ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA
PUMPS & MOTORS
Authorised Dealers for
Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 283, పేజీలు - 08

గురువారం, జనవరి 25, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY
CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

### మమతా బెనర్జీకి
## ప్రమాదం
### - తలకు గాయాలు



**కలకత్తా (ప్రశ్న న్యూస్)** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైనట్లుగా అధికారులు వెల్లడించారు. బర్ధమాన్ నుంచి కోల్ కత్తా తిరిగి వస్తుండగా మమతా బెనర్జీ కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఆమె తలకు స్వల్ప గాయం అయినట్లు

6లో

### తెలంగాణలో రుణమాఫీ,
## గ్యారంటీల అమలు
### - నిధులకు తుదిరూపు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీల దిశగా కార్యాచరణ ప్రారంభించింది. ఇప్పటికే ప్రజా పాలన ద్వారా పథకాల అమలుకు ధరఖాస్తులు స్వీకరించింది. ఈ నెలాఖరులోగా ఏ పథకానికి ఎంత మంది లబ్ది దారులకు అర్హత ఉందో తేల్చే అవకాశం ఉంది. ఆరు గ్యారంటీల్లో రెండింటిని ఇప్పటికే అమలు చేస్తున్న ప్రభుత్వం మిగిలిన వాటి అమలు దిశగా తుది రూపు ఇస్తోంది. లోక్ సభ ఎన్నికల నాటికి అమలు చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా కనిపిస్తోంది.

**గ్యారంటీలు - నిధులు**

ఆరు గ్యారంటీల అమలు ఇప్పుడు రేవంత్ ప్రభుత్వానికి సవాల్ గా మారుతోంది. ఈ పథకాల అమలుకు నిధుల సమీకరణ దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇదే సమయంలో లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్నాయి. పథకాలు అమలు చేస్తే ఎన్నికల్లో రాజకీయంగా ప్రయోజనం కలిగే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. ఈ క్రమంలోనే పథకాల అమలుకు ప్రాధాన్యత ఇస్తూ 2024-25 వార్షిక బడ్జెట్ రూపకల్పన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఫిబ్రవరి 14 నుంచి సమావేశాలను ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈసారి 'ఓట్-ఆన్-అకౌంట్' బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనుంది. దీంతో కేంద్ర బడ్జెట్‌ను చూసిన తర్వాతే రాష్ట్ర బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది.

6లో

### రైతుబంధు పడని వారు వీళ్ళని
## ఏ చెప్పుతో కొడతారో
### - కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది ఆరు గ్యారంటీలు కాదు 420 హామీలిచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏడ్చుకుంటూ, తుడుచుకుంటూ గెలిచిన ఎమ్మెల్యేలు హామీలు నెరవేర్చకపోతే బట్టలిప్పి కొడతామని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కరెంట్ బిల్లు కట్టవద్దని రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారని ఆ సంగతి ఏమైందని ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. "సోషల్ మీడియాను నమ్ముకొని మోదీ ప్రధాని అయ్యారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. నిజానికి కాంగ్రెస్ వాళ్ళు గెలుస్తామనుకోలేదు. ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చారు. అనుభవం లేదు కాబట్టే ఇప్పటి వరకు రైతుబంధు వేయలేదు. రైతు భరోసా ప్రారంభించానని గుంపు

6లో

## షర్మిలతో కాంగ్రెస్ డర్టీ పాలిటిక్స్
### - నిప్పులు చెరిగిన జగన్

ఏపీలో పీసీసీ ఛీఫ్ గా సోదరి వైఎస్ షర్మిల నియామకం ద్వారా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాజకీయాలపై సీఎం వైఎస్ జగన్ తీవ్రంగా మండిపడ్డారు. తిరుపతిలో ఓ జాతీయ మీడియా ఛానల్ నిర్వహిస్తున్న ఎడ్యుకేషన్ కాన్ క్లేవ్ లో పాల్గొన్న జగన్ కాంగ్రెస్ రాజకీయాలు, చంద్రబాబు అరెస్ట్, కేంద్రంతో సంబంధాలు వంటి కీలక అంశాలపై తన అభిప్రాయాల్ని ఎడిటర్ రాజ్ దీప్ సర్దేశాయ్ తో పంచుకున్నారు



**తిరుపతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ నీచమైన రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. గతంలో తన బాబాయి వివేకానందరెడ్డిని మంత్రిని చేసి తనపై ప్రయోగించిందన్నారు. ఇప్పుడు మళ్లీ తన కుటుంబాన్ని విడదీసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. తన సోదరి షర్మిలను ఏపీ అధ్యక్షురాలిగా నియమించి తనపై ప్రయోగిస్తోందన్నారు. ఇప్పటికిప్పుడే ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయినా తనకేం బాధ ఉందన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. రాజకీయ లబ్ధికోసమే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని విడదీసిందన్న ఆయన విభజించి పాలించడమే ఆ పార్టీ విధానమని విమర్శించారు. గతం నుంచి హస్తం పార్టీ పాఠాలు నేర్చుకోలేదన్న సీఎం జగన్

6లో

### సీఎం అయ్యాక జగనన్న గారు
## ఏం చేశారు?
### - విశాఖలో షర్మిల సెటైర్లు



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన షర్మిల జిల్లాల్లో పర్యటిస్తున్నారు. బుధవారం విశాఖ జిల్లా పర్యటనకు వచ్చిన ఆమె దస్పల్ల హొటల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. షర్మిల సమక్షంలో ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం మీడియాతో మాట్లాడిన షర్మిల తన అన్న సీఎం జగన్మోహన్ రెడ్డిపై సెటైర్లు వేశారు. మూడు రోజుల కిందట సీఎం జగన్ పై విమర్శలు చేస్తూ జగన్ రెడ్డి అని సంబోధించిన షర్మిలను ఆమె బంధువు వైవీ సుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. విశాఖలో మాట్లాడిన షర్మిల జగనన్న గారు అని సంబోధిస్తూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందంటూ, దీనికి కారణం జగనన్న గారు కాదా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో

6లో

### సీఎం రేవంత్ రెడ్డి
## భద్రతపై ఫోకస్
### - ఇంటెలిజెన్స్ కీలక నిర్ణయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీ విషయంలో ఇంటెలిజెన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన సెక్యూరిటీ సిబ్బందిని మొత్తం మార్చేయాలని సూచించింది. గత ప్రభుత్వంలో కేసీఆర్ వద్ద పని చేసిన ఏ ఒక్క అధికారిని, సిబ్బందిని రేవంత్ వద్ద ఉంచడానికి వీల్లేదని చెప్పింది. రేవంత్ రెడ్డికి సంబంధించిన సమాచారం లీక్ అవుతుండటంతో ఐబీ ఈ నిర్ణయం తీసుకుంది.సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగిసిన తర్వాత భద్రతా సిబ్బంది మార్పు ప్రక్రియ జరిగింది. తన వ్యక్తిగత సమాచారం బయటకు తెలియడంతో సీఎంవో అధికారులు, ఇంటెలిజెన్స్ అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో ఏం జరిగిందని అధికారులు ఆరా తీయగా సీఎం సమాచారం లీక్ అవుతందని ఇద్దరు ప్రైవేటు వ్యక్తులకు ఈ సమాచారం చేరుతుందని నిఘా వర్గాలు గుర్తించారు. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వద్ద భద్రతా అధికారులను మార్చాలని నిర్ణయించింది. ముందుగా పోలీస్ సెక్యూరిటీని మార్చేసింది. మాజీ సీఎం కేసీఆర్ దగ్గర పని చేసిన ఏ ఒక్క అధికారిని సిబ్బందిని కూడా సీఎం రేవంత్ వద్ద పెట్టొద్దని సీఎంవోను ఐబీ ఆదేశించింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక పలు విభాగాల అధిపతుల్ని మార్చిన సంగతి తెలిసిందే. కీలక పోస్టుల్లో ఉన్న పలువురు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లను మార్చారు. గత సీఎం కేసీఆర్ వద్ద ఉన్న సిబ్బందిలో కూడా చాలా మందిని మార్చారు. అయితే కొంత మంది భద్రతా సిబ్బంది మాత్రం పాతవారే కొనసాగుతున్నారు. ఈ క్రమంలో సీఎం సమాచారం లీక్ అవుతుండటంతో వారిని కూడా మార్చాలని ఇంటెలిజెన్స్ అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

**100 కోట్లు దాటిన టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి** 2లో

### జనసేనకు గాజు గ్లాసు
## గుర్తు ఖరారు
### - పవన్ కళ్యాణ్ హర్షం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల దగ్గరపడుతున్న వేళ జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి గుడ్‌న్యూస్ అందింది. జనసేన పార్టీకి ఎన్నికల గుర్తుగా గాజు గ్లాస్‌ను మరోసారి కేటాయించింది కేంద్ర ఎన్నికల సంఘం. ఈ మేరకు ఆ పార్టీకి ఎన్నికల సంఘం మెయిల్ ద్వారా సమాచారం అందించింది. ఉత్తర్వుల ప్రతులను జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు మంగళగిరిలోని కార్యాలయంలో పార్టీ లీగల్ సెల్ ఛైర్మన్ సాంబశివ ప్రసాద్ అందజేశారు. ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయంపై పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘంలోని అధికారులు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులకు గాజు గాసును కేటాయించాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘానికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. గత సార్వత్రిక ఎన్నికలు, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపైనే జనసేన అభ్యర్థులు పోటీ చేసిన విషయం తెలిసిందే.

అదే విధంగా ఈసారి ఎన్నికల్లో కూడా గాజు గ్లాసు గుర్తుతోనే జనసేన అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలవనున్నారు. కాగా, ఏపీలో మరి కొద్ది వారాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ-జనసేన పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయించాయి. అయితే, బీజేపీతో పొత్తుపై మాత్రం తేల్చుకోలేకపోతున్నాయి. తాము పొత్తులోనే ఉన్నామని మాత్రం బీజేపీ, జనసేన నేతలు చెబుతుండటం గమనార్హం.

6లో

## అవినీతి జాబితాలో కొత్త శాఖ చేరింది
### - సీవీ ఆనంద్ సంచలన ట్వీట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ సంచలన ట్వీట్ చేశారు. రాష్ట్రంలోని అత్యంత అవినీతి శాఖల్లో కొత్తగా ఎక్సైజ్ శాఖ వచ్చి చేరిందని ట్విట్టర్(ఎక్స్) వేదికగా ఆయన పేర్కొన్నారు.రెవెన్యూ, పోలీసు, రవాణా శాఖలతోపాటు ఎక్సైజ్ శాఖ ఇందులోకి చేరిందని ట్వీట్ చేశారు. సీవీ ఆనంద్ చేసిన ట్వీట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ శాఖల్లో అవినీతి నెలకొందని, ఎదైనా ముట్టజెప్పనిదే గానీ ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు పూర్తయ్యేలా లేదనే ఆరోపణలు తరచూ వింటూనే ఉంటాం. అయితే, ప్రజలు, విపక్షాలు ఆరోపించడం సాధారణమే కానీ ఓ ఐపీఎస్ అధికారి ప్రభుత్వ శాఖల్లో అవినీతి నెలకొందని పేర్కొనడం ఇప్పుడు సంచనలంగా మారింది. ప్రభుత్వంలోని అవినీతి శాఖల్లోకి మరో శాఖ చేరిందని ట్విట్టర్ వేదికగా ఏసీబీ డీజీ తెలపడం గమనార్హం. ఈ వ్యాఖ్యలు చేసింది డైనమిక్ ఆఫీసర్‌గా పేరు తెచ్చుకున్న ఏసీబీ డీజీ సీవీ అనంద్ కావడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రంలోని అత్యంత అవినీతి శాఖల్లో ఎక్సైజ్ శాఖ ఒకటని ఎక్స్ వేదికగా సీవీ ఆనంద్ పేర్కొన్నారు. రెవెన్యూ, పోలీసు, రవాణా శాఖలతో పాటు ఎక్సైజ్ శాఖ ఇందులోకి చేరిందని ట్వీట్ చేశారు. ఏసీబీ డీజీగా ఉన్న సీవీ ఆనంద్ చేసిన ఈ ట్వీట్ ఇప్పుడు రాజకీయంగానూ చర్చకు దారితీస్తోంది.

## ఇదేనా ఫ్రెండ్లీ పోలీసింగ్.?
### - యువతి జుట్టుపట్టి ఈడ్చుకెళ్లిన పోలీసులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూ మాటలు చెప్పే రక్షకభటులు నిరసనలు, ఆందోళనలు జరిగినప్పుడు మాత్రం అదేంటో నిరసనకారులపై తమ ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తుంటారు. నిరసన వ్యక్తం చేసేది రాజకీయ నాయకులు కాకుండా విద్యార్థులో, రైతులో, మహిళలో అయితే మాత్రం వారిపట్ల కొంచెం క్రూరంగానే వ్యవహరిస్తుంటారు. దీనికి సాక్ష్యమే ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో. జీవో నెం.55ను వ్యతిరేకిస్తూ హైదరాబాద్ రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీలో గత కొన్ని రోజులుగా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్నాయి. అయితే నిరసనకారులను చెదరగొట్టే క్రమంలో పోలీసులు కాస్త దురుసుగా ప్రవర్తించారు. విద్యార్థులకు మద్దతు తెలుపుతూ బుధవారం ఏబీవీపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుండగా ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే ఏబీవీపీ ఏబీవీపీ స్టేట్ సెక్రటరీ ఝాన్సీ పోలీసులను తప్పించుకుని పరుగెత్తారు. ఆమెను పట్టుకునేందుకు ఇద్దరు మహిళా పోలీసులు స్కూటీపై ఆమెను వెంబడించారు. దగ్గరికి చేరుకోగానే వెనుక ఉన్న పోలీసు ఝాన్సిని ఆపే ప్రయత్నంలో జుట్టును పట్టుకున్నారు. అయితే స్కూటీ రన్నింగ్‌లో ఉండటంతో ఝాన్సి కింద పడిపోయారు. అయినప్పటికీ ఆ పోలీసు జుట్టు వదలకుండా అలాగే పట్టుకున్నారు. అయితే ముందున్న పోలీసు బండిని వెంటనే ఆపేసింది. అయితే ఈ ఘటనలో విద్యార్థి నాయకురాలికి స్వల్ప గాయాలయ్యాయి. అయితే బండిని వెంటనే

6లో

# ఒలంపియాడ్ పరీక్షలో కాకతీయ విద్యార్థుల ప్రతిభ




**మంథని( ప్రశ్న న్యూస్ )** కాకతీయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 2023-2024 విద్యా సంవత్సరమునకు గాను ఆసియాలోనే అతిపెద్ద ఒలంపియాడ్ సంస్థ వారు నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ ఎన్ఎస్ఓలో ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ ఐ ఎం ఓ లో లెవెల్ - I లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఎన్ఎస్ఓలో లో 37 మంది, ఐఐఎంఓలో 79 మంది లెవెల్ - II కి అర్హత సాధించారు. లెవెల్ ఐఐఎం లో 28 మంది, 41 మంది గోల్డ్ మెడల్స్ ఎక్సెంట్ అవార్డులు లు ఎన్ఎస్ఓలో లో 63 మంది గోల్డ్ మెడల్ ఎక్సెన్స్ అవార్డు అవార్డులు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిహెచ్. ప్రదీప్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు, అధ్యాపక బృందానికి మరియు ప్రోత్సహించిన పోషకులకు అభినందనలు తెలిపారు. పట్టణాలకు పరిమితమైన ఇలాంటి ఐఐటి ఒలంపియాడ్ పోటీ పరీక్షలకు మారుమూల ప్రాంత విద్యార్థులు కూడా పాల్గొని పోటీ పడాలనే ఆకాంక్షతో విద్యార్థులకు ఆ దిశగా విద్యనందించుచు ముున్ముందు ఇలాంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా రూపకల్పన చేస్తామన్నారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి శ్రావణ్ రెడ్డి ప్రవంతి , పావనీ,లు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరనికై వినతి పత్రం అందజేత.



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పిఏ ఆకుల చంద్రశేఖర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ నూతన ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలనీ అలాగే కార్మికుల అందరిని పర్మినెంట్ చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వడ్లకొండ రాజయ్య,చిప్పకుర్తి చందు, సింగరపు గట్టయ్య,మల్లేష్,అశోక్, కార్మికులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యోద్యమంలో సుభాష్ చంద్రబోస్‌ది కీలకపాత్ర

**- డా. బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత దాసి నాగరాజు**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) భారతదేశ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలకంగా వ్యవహరించడం వల్లనే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత దాసి నాగరాజు అన్నారు. మంగళవారం సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని నిజాంపేట్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేతాజీ చిత్రపటానికి దాసి నాగరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ అహింస మార్గంలో దేశ స్వాతంత్ర్యాన్ని కాంక్షిస్తే సుభాష్ చంద్రబోస్ మాత్రం అందుకు విరుద్ధంగా ఒకరి దయవల్ల కాకుండా యుద్ధాలు, పోరాటాలతోనే స్వాతంత్ర్యాన్ని కాంక్షించారన్నారు. అందువల్లనే ఆజాద్ హింద్‌ఫౌజ్ సంస్థను ప్రారంభించి కోట్లాది భారతీయుల్లో స్వాతంత్ర్య ఆకాంక్షను లేవనెత్తి స్ఫూర్తి కలిగించారని దాసి నాగరాజు కొనియాడారు. దేశ ప్రజలకు మీరు మీ రక్తాన్ని ధారబోస్తే నేను మీకు భారతదేశ స్వాతంత్ర్యాన్ని బహుమతిగా ఇస్తానని చెప్పిన మహనీయుడు నేతాజీ సుబాష్ చంద్రబోస్ అని కొనియాడారు. కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీ జోసెఫ్, సన్‌రైస్ ఎంటర్‌ప్రైజెస్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ నర్సయ్య, అఖిల్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలకు అందుబాటులో ఆరోగ్యం




ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం వాడి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ధర్పల్లి ఎంపీడీవో కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ అధికారులూ అందరూ మీ చెంతకు వచ్చారు. చింతలు తీర్చుకోండి. ఆయుష్మాన్ భారత్ మీ సేవలో ఇస్తారు అబ్బ కార్డు డాక్టర్లు ఇస్తారు. కేంద్ర ప్రభుత్వం అంటే మనకు అంతగా తెలియక పోతుండే వారు ప్రవేశపెట్టిన పథకాలు కూడా ఎవరికి తెలియలేదు అనే ఉద్దేశం కొద్దీ మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తెలంగాణలో అమలు చేసుకోవాలని ఆయన సూచించారు ప్రజల నుంచి వచ్చిన ప్రశ్నలకు కూడా సమాధానం ఇస్తూ కార్యక్రమాన్ని నడిపించారు ఒక యువకుడు లేచి అన్ని సంక్షేమ పథకాలు రైతుల కైనా రైతు వెన్నుముక అంటే ఒక్క వెన్నుముక ఉంటే సరిపోతుందా అని ఒక వ్యక్తి అడిగిన ప్రశ్నలకు నువ్వు అడిగిన ప్రశ్నలకు సమాధానం నా దగ్గర ఉంది రేపు వచ్చి నా దగ్గర కలు నీకు తగ్గ మందు ఇస్తాను అంటూ చమత్కరించారు. అన్ని శాఖల వారు తమ తమ పరిధిలో ఉన్న లబ్ధి పొందే పథకాలకు వారు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, సీనియర్ నాయకుడు రోంద్ల గంగారెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ బుజ్జి, ఐకెపి సునీత, డ్రోన్ సంబంధించిన నడి కూడా గంగారెడ్డి, నిహారిక, ఆరోగ్యశ్రీ నరేందర్, రత్న గ్యాస్ ఇండస్ట్రీస్ రాజేశ్వర్, డాక్టర్ భారతి తదితరులు పాల్గొన్నారు

# 100 కోట్లు దాటిన టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి

## - హెచ్ఎండీఏలో అవినీతి తిమింగలం

**- ఒక్క అధికారి పై దాడి చేస్తే 100 కోట్లపైనే అక్రమాస్తులు**

**- రాష్ట్రవ్యాప్తంగా టౌన్ ప్లానింగ్ అధికారుల అక్రమ ఆస్తులు ఎన్ని కోట్లు.?**

**- జీహెచ్ఎంసిలో కోట్లు దాటిన అవినీతి అధికారులపై దాడులు ఎప్పుడు.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హెచ్ఎండిఏ కానీ జిహెచ్ఎంసి కానీ టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేసే చైన్ మెన్ నుండి ఎసిపి ఆపై ఉండే ఉన్నత అధికారుల అక్రమ ఆస్తులు అంత ఇంతా కాదు. ఒక్కొక్క అధికారి కోట్ల లో అక్రమ సొమ్ము సంపాదించి పెట్టుకున్నారు. అవినీతి అక్రమాలు భారీగా చేశారు. హెచ్ఎండీఏలో భారీ అవినీతి తిమింగలం ఏసీబీకి చిక్కింది. హెచ్ఎండీఏ పట్టణ ప్రణాళిక విభాగం డైరెక్టర్ శివబాలకృష్ణ ఆదాయానికి మించి భారీగా ఆస్తులు కలిగి ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ప్రస్తుతం ఆయన మెట్రో రైల్ ప్లానింగ్ అధికారి, రెరాలో కార్యదర్శిగానూ కొనసాగుతున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచే ఏకకాలంలో 14 బృందాలు శివబాలకృష్ణ నివాసం, కార్యాలయాలు, బంధువుల ఇళ్లలో సోదాలు చేశాయి. ఇప్పటి వరకు రూ. 100 కోట్లకుపైగా స్థిర, చర ఆస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు. అయితే ఇంకా బాలకృష్ణకు సంబంధించిన బ్యాంక్ లాకర్లు తెరవాల్సి ఉండటం గమనార్హం. దీంతో అందులోనూ భారీగా ఆస్తులుండే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటి వరకు రూ. 40 లక్షల నగదు, రెండు కిలోల బంగారం, స్థిర, చరాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు, 100కుపైగా ఖరీదైన చేతి గడియారాలు, 14 మొబైల్ ఫోన్లు, 10 ల్యాప్‌టాప్‌లు గుర్తించారు. మొత్తంగా 100 కోట్ల విలువైన ఆస్తులు బయటపడ్డాయి.

బాలకృష్ణ నివాసంలో క్యాష్ కౌంటింగ్ మెషీన్లను కూడా అధికారులు గుర్తించారు. నాలుగు బ్యాంక్ లాకర్లు కూడా గుర్తించినట్లు సమాచారం. ఈ తనిఖీలు గురువారం కూడా కొనసాగుతాయని అధికారులు తెలిపారు. హెచ్ఎండీఏలో ఉన్నప్పటి నుంచే ఈ అక్రమ ఆస్తులన్నీ కూడబెట్టినట్లు ఏసీబీ అధికారుల దర్యాప్తులో తేలింది. బ్యాంక్ లాకర్లు, బంధువుల ఇళ్లలో సోదాలు ముగిస్తే మరిన్ని ఆస్తులు బయటపడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు, రాజకీయ నేతల అండదండలతో అక్రమంగా కోట్లు కూడబెట్టినట్లు వచ్చిన సమాచారం ఆధారంగా ఏకకాలంలో ఏసీబీ అధికారులు దాడులు ప్రారంభించారు. భారీ మొత్తంలో లంచాలు తీసుకుని అక్రమ మార్గంలో అనుమతులు ఇచ్చినట్లు బాలకృష్ణ పై అభియోగాలున్నాయి.

# సమీర్ కమ్యూనికేషన్స్‌లో సాంసంగ్ 'గ్యాలక్సీ ఏఐ ఎస్-24' సిరీస్ విడుదల

**- వీఐపీ కస్టమర్లకు అత్యాధునిక ఏఐ ఫోన్ల అందజేత**







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పంజగుట్టలోని సమీర్ కమ్యూనికేషన్స్‌లో బుధవారం సాంసంగ్ కంపెనీ కొత్తగా రూపొందించిన 'గ్యాలక్సీ ఏఐ ఎస్-24' సిరీస్ మొబైల్ ఫోన్లను లాంచ్ చేశారు. సాంసంగ్ రీజనల్ టీం ఆధ్వర్యంలో ఇక్కడ నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా బుక్ చేసుకున్న వీఐపీ కస్టమర్లకు 'గ్యాలక్సీ ఏఐ ఎస్-24' హ్యాండ్‌సెట్లను అందించారు. అత్యాధునిక ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లతో కూడిన ఈ మొబైల్‌ను అందుకున్న వారిలో సినీ దర్శకులు, నిర్మాతలు, కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇతర ప్రీమియం కస్టమర్లు ఉన్నట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ఈకార్యక్రమంలో సాంసంగ్ రీజనల్ సేల్స్ మేనేజర్ సుమిత్ కుక్రేజా, రీజనల్ డిస్ట్రిబ్యూషన్ మేనేజర్ ఎస్‌కె నాగూర్ మౌలా, రీజనల్ మార్కెటింగ్ మేనేజర్ సౌరభ్ నాయక్, జోనల్ సేల్స్ మేనేజర్ సచిన్ జైన్, ఏబీఎం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ముంబయిలో మహాహారతి, మహాప్రసాదం, పసుపు కుంకుమ సంబురాలు

**- హాజరైన ఇందిరానగర్ చాల్ 2 ప్రెసిడెంట్ పుష్ప అమ్మ దేవేంద్ర**





**ముంబయి ( ప్రశ్న న్యూస్ )** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం శ్రీ రామ జన్మభూమి అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకుని సోమవారం ముంబై విలేపార్లే పశ్చిమం కే.డి రోడ్, ఇందిరానగర్ చాల్ నెంబర్ 2లో శ్రీ రాముని మహా హారతి, మహా ప్రసాదం,మహిళల పసుపు కుంకుమ సంబరాలు నిర్వహించారు.ఈ మేరకు శ్రీరాముని మహా భజన కార్యక్రమాలు ఏరియాలో నివసించే తెలుగు, తమిళ్, మరాఠీ, గుజరాతి, ఉత్తరప్రదేశ్, బీహార్ ప్రజల కుటుంబ సభ్యులతో కార్యక్రమం మహిళలు పెద్దలు యువత కుటుంబ సభ్యులతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విశ్వహిందూ పరిషత్ సంస్థ పెద్దలు, దండేశ్వర్ జిల్లా మంత్రి అశోక్ జడియర్, జితిన్ మోట్వనీతో పాటు ఇందిరానగర్ చాల్ నెంబర్ 2, మహిళాల అధ్యక్షురాలు,పుష్ప అమ్మ దేవేంద్ర పాల్గొన్నారు.కార్యకర్తలు అందరి సహకారంతో బాల రామయ్య విగ్రహ ప్రతిస్తాపనను పురస్కరించుకుని అంగరంగ వైభవంగా జరుపుకున్నామని ముంబయిలో స్థిరపడ్డ దుబ్బపల్లి వాసి, అఖిల భారత గంగపుత్ర మహాసభ జాతీయ కార్యదర్శి గుమ్ముల లక్ష్మీనారాయణ గంగపుత్ర తెలిపారు.

# చెరువులో దూకి వివాహిత ఆత్మ హత్య



**అన్నమయ్య జిల్లా** కుటుంబ కలహాలతో చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన విషాదకర సంఘటన కురబలకోట మండలంలో బుధవారం వెలుగుచూసింది... ముదివేడు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఆదినారాయణ కథనం మేరకు.. తెట్టు హరిజనవాడకు చెందిన మేకల ప్రసాద్ భార్య మేకల సుజాత( 38) విశ్వం కళాశాలలో పనిచేస్తోంది. ఈ నెల 19న కళాశాలకు వచ్చిన ఆమె సాయంత్రం ఇంటికి రాక పోవడంతో కుటుంబికులు చుట్టుపక్కల విచారించి జనవరి 21న ముదివేడు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఏఎస్ఐ ఆదినారాయణ మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కాగా బుధవారం అంగళ్ళు అక్కమ్మ చెరువులో సుజాత శవమై తేలింది. స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీసి, పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు...

## ప్రభుత్వ ముద్రణా కార్యాలయంలో

# అగ్ని ప్రమాదం

**హైదరాబాద్** మింట్ కౌపాండ్ లోని ప్రభుత్వ పుస్తక ముద్రణా కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ అగ్నిప్రమాదంలో పుస్తకాలు ముద్రించే యాత్రలు, పలు పుస్తకాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేసారు. విద్యుత్ ఘాతం వల్లే ఈ అగ్నిప్రమాదం సంభవించినట్లు అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ ముద్రణా కార్యాలయంలో అగ్ని ప్రమాదం

**హైదరాబాద్** మింట్ కౌపాండ్ లోని ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణా కార్యాలయంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. తెల్లవారుజామున జరిగిన ఈ అగ్నిప్రమాదంలో పుస్తకాలు ముద్రించే యాత్రలు, పలు పుస్తకాలు అగ్నికి ఆహుతి. అయ్యాయి. కార్యాలయంలో పని చేసే సిబ్బంది గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు.

వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది... మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.విద్యుత్ ఘాతం వల్లే ఈ అగ్నిప్రమాదం సంభవించినట్లు అగ్నిమాపక సిబ్బంది వెల్లడించారు. తెల్లవారుజామున జామున ఈ అగ్నిప్రమాదం జర

# విశాఖలో విదేశీయుడిపై దాడి

**విశాఖపట్నం** యారాడ బీచ్ లో ఒక విదేశీయుడి పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసారు. స్విట్జెర్లాండ్ చెందిన నోహ ఎల్లియస్ (24) యువకుడిని ఆకతాయిలు బెదిరించారు. యువకుడి బుజంపై కరిచి అతని వద్ద మొబైల్ తస్కరించి పరరైయారు. బాధితుడు న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాడు.

# నేడు జొన్నగిరి గ్రామం నందు "జయహో బిసి" కార్యక్రమం

**తుగ్గలి** మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామంలో గురువారం రోజున మధ్యాహ్నం మూడు గంటలకు "జయహో బీసీ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకట రాముడు చౌదరి లు తెలియజేశారు.ఈ సందర్భంగా బుధవారం రోజున వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు "జయహో బిసి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పత్తికొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కేఈ.శ్యామ్ కుమార్ హాజరవుతున్నట్లు వారు తెలియజేశారు.కావున గురువారం రోజున నిర్వహించు "జయహో బీసీ" కార్యక్రమానికి మండల పరిధిలోని గల తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, భూత్ ఇన్చార్జులు,యువకులు తదితరులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.

# సమస్యలపై ప్రశ్నిస్తే, పోలీసు నోటీసులా !

**- ప్రభుత్వాన్ని నిలదీసిన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్**



**బద్వేలు** సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసుల చేత నోటీసులు, అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడం ఏంటని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.జనవరి 25వ తేదీ విజయవాడలో జరిగే మునిసిపల్ ఉపాధ్యాయుల ధర్నాకు వెళ్ళకూడదంటూ తమ పాఠశాలకు వచ్చి పోలీసులు నోటీసులు జారీ చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని దీర్ఘకాలంగా ప్రభుత్వానికి పలుమార్లు ప్రాతినిధ్యాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలను నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు నిర్వహించలేదన్నారు. బదిలీలు, పదోన్నతులు చేపట్టకపోవడం మూలాన మున్సిపల్ ఉపాధ్యాయుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మునిసిపల్ పాఠశాలల్లోని ఉపాధ్యాయ పోస్టులను అప్గ్రేడ్ చేయాలని, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన పాఠశాలలను ఏర్పాటు చేయాలని, దీంతోపాటు మునిసిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ ఖాతాలను ప్రారంభించాలని, గతంలో ఉన్న పీఎఫ్ అకౌంట్ నుండి డబ్బులు డ్రా చేసుకునే అవకాశాన్ని కల్పించాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్స్ ప్రస్తుత డిడిఓ లకు అటాచ్ చేయాలని, అద్దె భవనాలలో నిర్వహిస్తున్న పాఠశాలలకు అద్దె చెల్లించాలని, కరెంటు బిల్లుల బకాయిలను చెల్లించాలని, మున్సిపల్ పాఠశాలలో నాన్ టీచింగ్ నియమకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ అధికారులకు ఎన్నో మార్లు ప్రాతినిధ్యాలు చేశామన్నారు. ప్రాతినిధ్యాలు చేసినప్పుడు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారే తప్ప, సమస్యలను పరిష్కరించిన పాపాన పోలేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ శాంతియుతంగా నిరసన తెలిపేందుకు యుటిఎఫ్ ధర్నాకు పిలుపునిస్తే సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా యూటీఎఫ్ నాయకులను, ఉపాధ్యాయులను నిర్బంధించడం, నోటీసులు జారీ చేయడం తగదన్నారు. సమస్యలను పరిష్కరించకుండా పోలీసుల ద్వారా ఉద్యమాలను నిలువరించాలనుకుంటే ఈ ప్రభుత్వం తగు మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. నిర్బంధాలు ప్రయోగిస్తే తమ ఉద్యమం ఆగదని, మరింత తీవ్రతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**తుగ్గలి** ఓటు హక్కు పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తుగ్గలి తహసిల్దార్ రవి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 25 గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవమని,జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులు అందరూ ప్రభుత్వ కార్యాలయాల యందు మరియు ప్రభుత్వ పాఠశాలల యందు ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన తెలియ జేశారు. మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొని ప్రజలకు మరియు విద్యార్థులకు ఓటర్ల ప్రతిజ్ఞను నిర్వహించి ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించాలని తహసిల్దార్ రవి తెలియజేశారు.

# అభిరుచి మదు రూటే సపరేటు

**నంద్యాల** నంద్యాల పట్టణంలో ఎన్నికల వేడి వేసవిని తలపిస్తుంది.టికెట్లు టెన్షన్,గెలుపు టెన్షన్,ఆకర్షణ టెన్షన్ తో నాయకులు తలలు పట్టుకుంటున్నారు.వైసిపి,టిడిపి లో టికెట్లు లొల్లి కొనసాగుతుంది.ఎవరికి వారు,తమకే అంటూ ప్రచారాలు చేసుకుంటున్నారు.ఈ నేపథ్యంలోనే చాపకింద నీరులా తన స్టైల్ తనదే అన్న రీతిలో గుట్టు చప్పుడు కాకుండా అభిరుచి మదు పావులు కదుపుతున్నారు.నంద్యాలలో బిజెపి కి జోష్ నింపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నంద్యాల రాకతో బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది.ఈ నేపథ్యంలోనే బలాన్ని పెంచుకోవడానికి మొదటి టార్గెట్ గా ఆర్యవైశ్య సామాజిక వర్గాలను కలవడం మొదటి స్టెప్ గా నిర్ణయించుకొని జేవిసి ప్రసాద్ ను కలిశారు.

# మీకు గ్రామాలకు ఏ అభివృద్ధి కావాలన్నా రావాలన్నా బెల్టు షాపులు మూసివేయాల్సిందే

**మునుగోడు** మునుగోడు మండలం ఊకొండి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన,, అనంతరం 16 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి... ఈ సందర్భంగా మీ గ్రామాలకు ఏ అభివృద్ధి కావాలన్నా రావాలన్నా బెల్టు షాపులు మూసివేయాల్సిందేనని కరాకండిగా కుండ బద్దలు కొట్టి చెప్పారు. ఎన్నికల సమయంలో ఎందరో మహిళా తల్లులు కోరిన మాట ప్రకారమే ఈ బెల్ట్ షాపుల మూసివేత నిర్ణయమన్నారు...ఉకొండి గ్రామంలో తన ఐదుగురు కుమారులు తాగుడుకు బానిసలయ్యారని కన్నీరు మున్నీరుగా విలపించింది బుచ్చమ్మ అనే వృద్ధ మహిళ... వెంటనే స్పందించి అక్కడికక్కడే గ్రామస్తులు మహిళలతో బెల్ట్ షాపులు మూసివేయాలని ప్రతిజ్ఞ చేయించారు...

# మాదిగల శాతం తగ్గించే కుట్ర మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చట్టసభలో మాదిగల శాతం తగ్గించే కుట్రలకు తెరలేపారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్ దొరల పాలన చేస్తే....రేవంత్రెడ్డి పట్వారీ పాలన చేస్తున్నారని మండిపడ్డారు. నియామకాలు పారదర్శకత కంటే...కులతత్వానికే పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక సమతుల్య దెబ్బతింటుందని ఆక్షేపించారు. హైరాబాద్ సోమాజిగూడలోని ప్రెస్క్లబ్లో మందకృష్ణ మాదిగ రాష్ట్రంలో జరుగున్న ప్రభుత్వ పాలన తీరుపై పలు విమర్శనాస్త్రాలను సంధించారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అంశం సుప్రీం కోర్టులో ఉందని....వర్గీకరణ జరిగే వరకు ప్రభుత్వ నియామకాలు చెప్పట్టవద్దన్నారు. ఇండియా కుటమి నుంచి ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని ప్రకటన చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేఖ రాసినప్పుడే ఆ పార్టీని మాదిగలు విశ్వసిస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మాదిగలకు జరుగుతున్న అన్యాయాలను సరిచేయకపోతే, వారి అవేదన అగ్రజ్వాలగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు..

# ఆడపిల్లను పుట్టనిద్దాం.. చదవనిద్దాం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**కర్నూలు :** బాలికలను "పుట్టనిద్దాం, బతకనిద్దానీ, చదవనిద్దాం, ఎదగనిద్దాం" అనే భావనతో బాలికల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు..బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పాల్గొన్నారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.. ఎన్నో వేల సంవత్సరాల క్రితం నుండి మనుషుల ఆలోచనా విధానంలో ఆడపిల్ల అంటే కేవలం బానిసత్వం, బరువుగా చూసే మనస్తత్వం నుండి బయటికి వచ్చే ప్రయత్నాలలో భాగంగానే ఈరోజు జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.. ప్రతి ఒక్కరు ఈరోజు యొక్క ప్రాముఖ్యతను, పునరంకితం అవ్వాల్సిన అవసరాన్ని, రోజు మనం చేసే పోరాటాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరాన్ని బాలికా దినోత్సవం చాటి చెబుతుందన్నారు. తెలిసీ తెలియని అమాయకత్వంతో కొంతమంది ఆడపిల్లలు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు..ప్రతిరోజు మన జీవితం పోరాటమే అని, పోరాటానికి ఏ రోజైతే భయపడో, తెలిసి తెలియకో వదిలేస్తామో ఆరోజు మన అస్తిత్వాన్ని కోల్పోయి భవిష్యత్తు లేని వారవుతామనే విషయాన్ని ప్రతి రోజు గుర్తు చేసుకోవాలని అమ్మాయిలకు సూచించారు.. మన అస్తిత్వాన్ని మనమే పోరాటం చేసి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంట్లో పుట్టినప్పటి నుండి చనిపోయేంత వరకు ప్రతి రోజూ బ్రతకడానికి, పేదరికంతో సంబంధం లేకుండా పోరాటం చేయాల్సి ఉంటుందన్నారు. సమాజం లో భద్రత లేదని, ఆర్థిక భారం కుటుంబం మీద పడుతుందేమో అనే ఆలోచన కారణాలతో భ్రూణ హత్యలు చేయిస్తున్నారని, ఆడపిల్లలకు చిన్నప్పటినుండి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లాంటివి నేర్పించినట్లయితే ఏ చిన్న అపాయం మన దగ్గరికి వచ్చినా గాని సహాయం అందించగలిగే స్థాయికి ఎంపవర్ చేయగల్గితే భద్రత లేని సమాజం యొక్క సమస్యలను పరిష్కరించిన వాళ్ళమవుతామన్నారు. అబ్బాయితో పాటు అమ్మాయిలు సమానంగా చదువుకొని, ఆర్థికంగా తన కాళ్ళ మీద తాను నిలబడితే, ప్రతి అమ్మాయి కుటుంబ బాధ్యత తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.. ఇందుకు నిదర్శనం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళ అని అన్నారు.. చదువుకొని తన కాళ్ళ మీద తాను నిలబడినప్పుడు, ఆర్థిక స్వావలంబన కలిగినప్పుడు తల్లితండ్రుల యోగక్షేమాలను, పిల్లల చదువులను ఆడపిల్ల చూసుకున్న విధంగా కొడుకులు చూసుకోలేరని, ఇంతకు మించిన ఉదాహరణ ఏం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు.. అందుకే ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ ఆడపిల్లలను బాగా చదివించి వారి కాళ్ళ మీద వారు నిలబడే విధంగా చూసుకోవాలన్నారు.. రానున్న తరాలకు ధైర్యంతో పాటు, పోరాట స్ఫూర్తిని కూడా కలిగించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.. వేల సంవత్సరాలుగా మహిళలను తక్కువ తక్కువ అని ఏ విధంగా అయితే మభ్య పెడుతున్నారో, మేము తక్కువ కాదు అని కృషి చేస్తే తప్ప ఇటువంటి బాలికా దినోత్సవాలు జరుపుకోవాల్సిన అవసరం ఉండదని, లేదంటే ఇంకా వంద సంవత్సరాలు వచ్చినా బాలికల దినోత్సవాలు జరుపుకుంటూనే ఉంటామన్నారు.. ఎంతోమంది డబ్బున్న కుటుంబాలలో కూడా అబ్బాయిలకి ఇచ్చిన ప్రాముఖ్యత అమ్మాయిలకు ఇవ్వరని, ఎంతసేపు అమ్మాయిలను పెళ్లి చేసి పంపించాలనే ఆలోచనలో ఉంటారే తప్ప వారిని వారి కాళ్ళ మీద ఉద్యోగం చేస్తూ నిలబడి ఆర్థికంగా బలవంతులను చేయాలన్న ఆలోచన మాత్రం చేయరన్నారు. అమ్మాయిలకు ఏ విధంగా అయితే సెల్ఫ్ రెస్పెక్ట్ నేర్పిస్తారో అదే విధంగా అబ్బాయిలకు సైతం నేర్పించాలన్నారు. మన జీవితం మరో అమ్మాయికి స్ఫూర్తిదాయకంగా ఉండే విధంగా ఉండాలని, మన హక్కుల కోసం మనం పోరాడాల్సిన అవసరం ఉందని, మన హక్కుల కోసం ఎంతోమంది పోరాడారని, వారి త్యాగాలు అన్నిటిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఓటింగ్ హక్కు కొన్ని సంవత్సరాలు పోరాడితే వచ్చిందని, జీవించే హక్కు కూడా చాలా సంవత్సరాలు పోరాటం చేస్తే వచ్చిందని వీటన్నిటిని గుర్తుపెట్టుకోకపోతే బాధ్యతా రాహిత్యం అనిపించుకుంటుందన్నారు.. మన గౌరవాన్ని మనం నిలుపుకోవాలి, మన కాళ్ళ మీద మనం నిలబడాలి అప్పుడే చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా మార్చగలుగుతాము అనే విషయాలను ప్రతిరోజు గుర్తు చేసుకోవాలని ప్రతిరోజు బాలికా దినోత్సవం జరుపుకోలేము కనుక ఈరోజు బాలికల దినోత్సవంలో ఏ విషయాలు అయితే చర్చించామో ఆ విషయాలను ప్రతిరోజు గుర్తు చేసుకోవాలని హాజరైన మహిళలకు కలెక్టర్ సూచించారు. అచిఅ చైర్మన్ జుబేదా మాట్లాడుతూ జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాన్ని 2008 సంవత్సరం నుండి నిర్వహించినప్పటికి కూడా ఇంకా అనుకున్న స్థాయిలో సమాజంలో మార్పు రాలేదన్నారు.. ఈ కార్యక్రమాన్ని ముఖ్యంగా ఇక్కడ హాజరైన తల్లులు, అమ్మాయిలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించడం జరుగుతుందన్నారు.. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం చాలా మెరుగుగా ఉందని ఎందుకంటే ఈ రోజు ఈ స్టేజ్ మీద ముఖ్య అతిథులలో 10 మంది కంటే ఎక్కువ మహిళలే ఉన్నారని అందులో మరి ముఖ్యంగా కలెక్టర్ మహిళ ఉండడం విశేషమన్నారు.. ప్రతి రోజూ ప్రతి ఒక్కరి ఇంట్లో మహిళ దేవతలకు పూజిస్తారని అయితే ఇంట్లో ఉన్న మహిళలకు మాత్రం ఎందుకంత ప్రాముఖ్యత ఇవ్వరనేది మాత్రం ఇప్పటికీ ప్రశ్నార్ధకంగా ఉందన్నారు?? పాఠశాలలల్లో ప్రైమరీ లెవల్ వరకు ఆడపిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లాంటివి అవగాహన కల్పించాలన్నారు.. ప్రతి ఒక్క బాలిక ఇరవై ఒక్క సంవత్సరం వయసు వచ్చిన తర్వాత వివాహం చేసుకోవాలని, మైనర్ బాలికలకు వివాహం చేయడం చట్టపరమైన నేరంగా భావించడం జరుగుతుందని పేర్కొన్నారు. సెక్సువల్ హెరాస్మెంట్ కమిటీ చైర్మన్ మాధవి శ్యామల మాట్లాడుతూ ఆడపిల్లను రక్షిదానీ – ఆడపిల్లను చదివిదానీ అనే స్లోగన్ తో జాతీయ బాలిక వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఆడపిల్లల హక్కుల గురించి చైతన్యం కల్పించడం, బాలిక విద్య ప్రాముఖ్యత, వారి ఆరోగ్యం, పోషణపై అవగాహన పెంచడం వంటివి జాతీయ బాలికల దినోత్సవ ముఖ్య లక్ష్యాలన్నారు. ఇక్కడ ఉన్న ఆడపిల్లలందరూ బాగా చదువుకొని డాక్టర్లు, కలెక్టర్లు లాంటి ఉన్నత హోదాలో ఉండాలన్నారు... బాగా చదువుకొని ఒక ఉన్నత స్థానంలో ఉండడంతో ఒక్కరి మీద ఆధార పడల్సిన అవసరం ఉండదన్నారు. దిశా డిఎస్పీ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలకు ప్రతిరోజు ఏదో ఒక సంఘటనలు జరుగుతున్నాయని అటువంటి తరుణంలో దిశా తరుపున ఇక్కడ హాజరైన వారికి కొన్ని సూచనలు ఈ కార్యక్రమం ద్వారా ఇవ్వడంతో మంచి జరుగుతుందనే నమ్మకం ఉందన్నారు.. తల్లిదండ్రులు ఎంతసేపు ఉన్నా అమ్మాయిలను బయటికి వెళ్లొద్దు, తిరగొద్దు అనే నియమాలు పెట్టడం కాకుండా మీ ఇంట్లో ఉన్న కొడుకుకు అమ్మాయిల పట్ల ఏ విధంగా ప్రవర్తించాలి, ఎటువంటి వారితో స్నేహం చేయాలి, ఏ ఏ అలవాట్లకు దూరంగా ఉండాలనే విషయాలను చెప్పి సక్రమంగా పెంచినట్లైతే సమాజంలో ఎటువంటి హాని కలగకుండా చైతన్యంగా ఉంటుందన్నారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు అందించారు.. తదనంతరం "నేటి ఆడపిల్ల రేపటి అమ్మ" అనే బ్రోచర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు... కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మమ్మ , పిసి పి ఎన్ డి టి నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్, డెమో ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో డిటిహెచ్ టెక్నీషియన్ బండి రామకృష్ణ మృతి

**తుగ్గలి** బనగానపల్లె నియోజకవర్గం యాగంటి సమీపంలోని మాదరాశి పల్లె గ్రామానికి చెందిన డిటిహెచ్ టెక్నీషియన్ బండి రామకృష్ణ (45) ఆరోగ్య కారణంగా జనవరి మూడవ తేదీన మరణించాడు.ఇతను డిటిహెచ్ టెక్నీషియన్ గా పనులను నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు.మృతి చెందిన వ్యక్తికి భార్య సుబ్బ రత్నమ్మ,ఇద్దరు కూతుర్లు కలరు.తోటి టెక్నీషియన్ మృతి చెందిన విషయం తెలుసుకొన్న కర్నూలు డిటిహెచ్ యూనియన్ సభ్యులు యూనియన్ తరఫున 16000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యుల కొరకు పోగు చేశారు.పోగు చేసిన మొత్తాన్ని తుగ్గలి డిటిహెచ్ టెక్నీషియన్ పంపాపతి,రాంపల్లి టెక్నీషియన్ మధులు బండి రామకృష్ణ స్వగ్రామమైన మాదరాశి పల్లెకు వెళ్లి ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులైన భార్య కూతుర్లకు అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు కర్నూలు డిటిహెచ్ టెక్నీషియన్ యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కర్ణాటక మద్యం అమ్మిన సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు

**- 16 కర్ణాటక మద్యం బాక్సులు స్వాధీనం**

**కౌతాళం** రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మిగనూరు డిఎస్పి సీతారామయ్య ఆధ్వర్యంలో కోసిగి సీ ఐ ప్రసాద్ సమక్షంలో కౌతాళం ఎస్ ఐ మరియు సిబ్బంది తో కలసి బుదవారం తెల్లవారుజామున కౌతాళం మండలం

వల్లూరు గ్రామం శివారున గల తుంగభద్ర నది ఒడ్డున పంప్ హౌస్ వద్ద కర్ణాటక రాష్ట్రం మాన్వి టౌన్ నుండి అక్రమంగా కర్ణాటక మధ్యనీను తరలిస్తున్న కోసిగి మండలం, కడిదొడ్డి గ్రామానికి చెందిన తోవి వినోద్ కుమార్ మరియు కౌతాళం మండలం బాపురం గ్రామానికి చెందిన రాగప్పలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 16 బాక్సులు 1536 కర్ణాటక ఒరిజినల్ ఛాయిస్ డీలర్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లను ఒక మోటార్ సైకిల్ ను మరియు నదిలో రవాణాకి ఉపయోగించిన తెప్పను సీజ్ చేసి వారిని రిమాండ్ కు పంపడమైనది. డిఎస్పి శ్రీ సీతారామయ్య దాడులు నిర్వహించిన కోసిగి సి ఐ ప్రసాద్ ఎస్ ఐ నరేంద్ర కుమార్ రెడ్డి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సోమల నాయక్ పోలీస్ సిబ్బంది వీరాంజి, మద్దిలేటి, రామచంద్ర, వీరేష్ నారాయణ లను ప్రత్యేకంగా అభినందించడమైనది.

# తెర్నేకల్ గ్రామంలో పేదలకు పట్టాలు ఇవ్వాలి

**దేవనకొండ** మండలం తెర్నేకల్ గ్రామంలో 312 సర్వే నెంబర్ లో 1996 సంవత్సరంలో కోటి వరాల పథకం కింద ఆనాటి ప్రభుత్వం పేదలకు పట్టాలు మంజూరు చేసిందని అదే స్థలంలో జగనన్న కాలనీ ఏర్పాటుచేసి పేదల కడుపు కొట్టడం అన్యాయమని వెంటనే గతంలో పట్టాలి ఇచ్చిన లబ్ధిదారులకు స్థలాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్ మండల కార్యదర్శి మహబూబాషాలు బుధవారంనాడు స్థానిక తాసిల్దార్ కు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టాలు ఉన్న స్థలంలో తిరిగి నూతన పట్టాలి ఇవ్వడం ప్రజల మధ్య విభేదాలు పెట్టడమేనని , జగనన్న కాలనీ ఏర్పాటు సందర్భంగా శంకుస్థాపనకు వచ్చినప్పుడు ఆ గ్రామంలోని అక్కడ స్థలంలో పట్టాలు ఉన్నటువంటి పేదలు అధికారులు అడ్డుకోగా గతంలో పట్టాలు ఉన్నటువంటి లబ్ధిదారులకు కూడా న్యాయం చేస్తామని చెప్పి ఆనాటి ఆర్డిఓ, డీఎస్పీ, సిఐ గారు హామీ మేరకు ఆరోజు పట్టాదారులు ఆందోళన విరమించారని అయితే తిరిగి అదే స్థలంలో గ్రామంలోని కొంతమంది అధికార పార్టీ నాయకులు సదరు ఇళ్ల స్థలాలలో కొత్త పేర్లు ఎక్కించే ప్రక్రియ చేపడుతున్నారని ఇది ప్రజలను మోసం చేయడం అని పేర్కొన్నారు

గతంలో ఉన్న లబ్ధిదారులకు అక్కడే నూతనంగా పట్టాలు మంజూరు చేయాలని అధికారులు ఈ విషయంపై పొరపాటు ధోరణితో వ్యవహరిస్తే తీవ్ర ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బజారి, కెపి రాముడు, యూసుఫ్ భాష, ప్రజా సంఘాల నాయకులు అశోక్ ,పాండు, శ్రీను వాసులు తదితరులు పాల్గొన్నారు

# మాలలకు అన్ని పార్టీలు టికెట్లు ఇవ్వాల్సిందే!

**శ్రీశైలం** ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎస్ సి రిజర్వుడు స్థానాలైన కోడుమూరు మరియు నందికొట్కూరు నియోజకవర్గాలలో ఏదో ఒక స్థానంలో ప్రతి పార్టీ మాలలకు టికెట్ కేటాయించాలని ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రతి మాల సోదరుడు డిమాండ్ చేస్తున్నారు అని మాల మహానాడు రాష్ట్ర నాయకులు మల్లె ఎలీషా, ప్రాతకోట రమేష్, జై భీమ్ జై భారత్ వ్యవస్థాపకులు ,రాష్ట్ర నాయకులు పెరుమాళ్ళ చెన్న కేశవులుడిమాండ్ చేశారు. నియోక వర్గంలో స్థానికులు గా ఉండి విద్యావంతుడు సమర్ధుడు రాజకీయ అవగాహన, సామాజిక స్పృహ కలిగిన స్థానికుడికి టికెట్ ఇవ్వడం వల్ల గెలిచే అవకాశాలుఎక్కువ గా ఉన్నాయి ఏ పార్టీ అయినా మాలలకు టికెట్ కేటాయించకపోతే ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 14 అసెంబ్లీ మరియు రెండు పార్లమెంటు నియోజకవర్గాలలో ఆపార్టీ ఓటమికి మాలలు కృషి చేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. మాలలు ప్రతి పార్టీ లో ఉన్నారని, మాలలను విస్మరిస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మేము ఏ ఒక్క కులానికి వ్యతిరేకం కాదని, అన్ని కులాలకు సమన్యాయం చేయాలని, ఇప్పటికే వైకాపా కోడుమూరు లో మాదిగలకు , నందికొట్కూరు లో మాలలకు కేటాయించిందని, తెలుగుదేశం పార్టీ కూడా ఏదో ఒక చోట మాలలకు టికెట్ ఇవ్వాల్సిందే అని మాలలందరూ డిమాండ్ చేస్తున్నారు. అలా చేయని పక్షంలో ఉమ్మడి జిల్లాలోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థులందరూ భారీగా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



**నంద్యాల** నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు.మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నెరవాటి అరుణకుమారి, డాక్టర్ సుసుమ, డాక్టర్ శైలజల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ చైర్ పర్సన్ నాగిని రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మాజీ రాష్ట్ర అధ్యక్షుల ఫోరం చైర్మన్ డాక్టర్ జి రవికృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మహిళా సాధికారతపై నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం రూపొందించిన వీడియోను డాక్టర్ రవి కృష్ణ ఆవిష్కరించారు.బాలికలు, యువతుల కోసం నంద్యాల మిషన్ పింక్ హెల్త్ వాట్సాప్ హెల్ప్ లైన్ ను నాగిని రెడ్డి ఆవిష్కరించారు.డాక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ వాట్సాప్ హెల్ప్ లైన్ ద్వారా బాలికలు,యువతుల ఆరోగ్య సంబంధ సందేహాలకు మహిళా వైద్యులు సమాధానాలు ఇస్తారని తెలిపారు.నాగిని రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ఈరోజు ముందంజ వేస్తున్నారని ,విజయాలు సాధిస్తున్నారని,తల్లిదండ్రులు బాలికలను వారు ఎంచుకున్న రంగంలో రాణించేలాగా ప్రోత్సహించాలని కోరారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దేశంలో వైద్య, ఆరోగ్య రంగంలో వివిధ స్పెషాలిటీ మహిళా వైద్యుల ప్రాధాన్యత పెరుగుతున్నదని, నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం, మిషన్ పింక్ హెల్త్ విభాగం సామాజిక సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షురాలు డాక్టర్ వసుధ, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,డాక్టర్ నాగమణి ,డాక్టర్ నర్మద ,డాక్టర్ కల్పన, డాక్టర్ సరిత, డాక్టర్ సునీత, డాక్టర్ మాధవి,డాక్టర్ లలిత, డాక్టర్ తనూజ, పలువురు మహిళా వైద్యులు, ఆసుపత్రుల మహిళా ఉద్యోగులు, పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రయాణం.. అప్రమత్తతతో వ్యవహరించాలి




**హైదరాబాద్ :** జనవరి 15వ తేదీ నుండి ఫిబ్రవరి 14వ తేదీ వరకు రోడ్డు భద్రత మాసంగా మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్పోర్ట్ అండ్ హైవేస్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. రోడ్డు ప్రమాదంలో ఎక్కువగా యువత చనిపోతున్నందున ఇంజనీరింగ్, ఎన్ఫోర్స్మెంట్, ఎడ్యుకేషన్, ఎమర్జెన్సీ ల ద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రణపై దృష్టి సారించారు. కాలనుగునంగా వాహనాల సంఖ్య పెరుగుతుండడం, రోడ్లు విస్తారంగా ఉన్నప్పటికీ ప్రయాణికులు తగిన జాగ్రత్త తీసుకోకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి.2022 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో 7500 మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోగా భారత దేశంలో 1,68,000 మంది చనిపోయారని గణంకాలు చెబుతున్నాయన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం, ఓవర్ స్పీడింగ్ ,డేంజరస్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం తదితర కారణాలవల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపద్యం లో రహదారులు ఉండే ప్రాంతాల్లో రోడ్ సేఫ్టీ క్లబ్బులను ఏర్పాటు చేయాలని, పోలీస్ కార్యాలయంలో డిస్టిక్ రోడ్ సేఫ్టీ బ్యూరో , కమిషనరేట్ లలో కమిషనరేట్ రోడ్ సేఫ్టీ బ్యూరో ఏర్పాటు చేసుకోవాలని పోలీసుశాఖ సూచించింది. అవసరమైతే ఈ చలాన్ నిధుల ద్వారా స్పీడ్ గన్స్ బ్రీత్ అనలైజర్స్ వంటి వాటిని కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలించాలని , రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడే వారికి "గుడ్ సమా రిటన్" పేరిట సన్మానం చేయాలని డిజిపి చూచనలు చేసారు..ఈ రకమైన చర్యలు ఈ నెలకే పరిమితం కాకుండా దీర్ఘకాలంలోనూ అనుసరించాలని పోలీసు అధికారులకు డిజిపి స్పష్టం చేశారు.

# బీసీల సమగ్రాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టండి..

**- ముఖ్యమంత్రికి దాసు సురేష్ లేఖ, మంత్రి పొన్నంతో సమావేశం..**

**హైదరాబాద్ :**దశాబ్దకాలంగా తెలంగాణలో అపరిష్కృతంగా ఉన్న బీసీ సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయానికి గతవారం నివేదికను సమర్పించామని అట్టి విషయాలపై బీసీ మంత్రి పొన్నంప్రభాకర్ తో భుదవారం సమావేశమయ్యామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ భుదవారం సెక్రటేరియట్ లోని మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో బీసీలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోయారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసినలేఖలో సమగ్రంగా వివరించామని దాసు సురేష్ పేర్కొన్నారు.కేసీఆర్ ప్రభుత్వం కో ఆపరేటివ్ సొసైటీలకు ఎన్నికలు నిర్వహించకుండా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 19 శాతానికి తగ్గించి బీసీ కార్పొరేషన్లు ఫెడరేషన్లకు పాలకమండళ్లను నియమించకుండా బీసీ నాయకత్వాన్ని అడుగడుగునా అణచివేసిన వైనాన్ని వివరించామన్నారు. ప్రభుత్వం త్వరలో ప్రకటించబోయే నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత నివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లేఖలో కోరారు.మంత్రి పొన్నంప్రభాకర్ తో జరిగిన సమావేశంలో తెలంగాణలో బీసీల జనగణన, బీసీ డిక్లరేషన్ అమలు బీసీల విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలపై చర్చించామని దాసు సురేష్ మీడియాకు వివరించారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న బీసీ గురుకులాలకు సొంత భవనాలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. విద్యపై బడ్జెట్ కేటాయింపులను కేసీఆర్ ప్రభుత్వం క్రమంగా తగ్గించడాన్ని సంఖ్యాపరంగా మంత్రికి వివరించారు. 2014 -15-వార్షిక బడ్జెట్ లో 10 .89 శాతం విద్య కోసం వెచ్చించగా 2022 -23 నాటికి బడ్జెట్లో కేవలం6 .24 శాతం మాత్రమే వెచ్చించి ప్రైవేట్ యూనివర్సిటీలకు తెరతీసిందన్నారు. తద్వారా బీసీ ఎస్సీ ఎస్టీలు రిజర్వేషన్లను కోల్పోయి విద్యకు దూరమయ్యారన్నారు. కొత్తగా ప్రారంభమైన ప్రైవేట్ యూనివర్సిటీలలో బీసీలకు రిజర్వేషన్లు సాధ్యమయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్సును జారీ చెయ్యాలని మంత్రిని దాసు సురేష్ కోరారు.బీసీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని త్వరలోనే బీసీ సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారని దాసు సురేష్ మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గౌరవ అధ్యక్షులు దొంత ఆనందం , గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు భండారి పద్మావతి , ప్రధాన కార్యదర్శి ప్యారసాని దుర్గేష్ , గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ బింగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు .

## బస్సు కిటికీలో ఇరుక్కున్న ప్యాసింజర్ తల

**టెక్కలి** శ్రీకాకుళం జిల్లా టెక్కలి ఇందిరా గాంధీ జంక్షన్ వద్ద బుధవారం ఓ వ్యక్తి తల బస్సు కిటికీలో ఇరుక్కుంది. సంతబొమ్మాలికి చెందిన సుందర్ రావు అనే వ్యక్తి ఆర్టీసీ బస్సులో వస్తూ ఫిక్స్ కిటికీ డోర్ నుంచి తల బయటకు పెట్టాడు. సుమారు 15 నిమిషాలు అవస్థలు పడుతుండడంతో గుర్తించిన డ్రైవర్ బస్సును టెక్కలిలో ఆపి స్థానికుల సహాయంతో తలను బయటకు తీశారు.

# జాతికి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్

**విజయవాడ** జాతికి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అని.. ఆ మహనీయుడి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విశాఖ జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ పిలుపునిచ్చారు. విజయవాడలో 206 అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ పురస్కరించుకుని.. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రామాటాకీస్ కూడలి వద్ద సామాజిక సమతా సంకల్పం పేరిట మానవహారం జరిగింది. మానవహారంలో డీఆర్వో పాల్గొని.. రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అంబేడ్కర్ భవన్ వరకు కొనసాగిన సమైక్యత ర్యాలీలో పాల్గొన్న ఆయన.. అంబేడ్కర్ దంపతుల విగ్రహాలకు వివిధ సామాజిక వర్గాల నాయకులు, జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భవన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి.. సామాజిక సమతా సంకల్పం చైతన్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం అంబేడ్కర్ చేసిన కృషి, పోరాటం ఎనలేనిదన్నారు. ఆయన స్ఫూర్తిని వాడవాడలా తీసుకువెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ అంబేడ్కర్ భావజాలాన్ని ప్రజలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. కార్యక్రమం అనంతరం వెంకటరావు సమర్పించిన ఇంటింటా రాజ్యాంగం, అండమాన్‌కు చెందిన బతుకుల అప్పారావు సమర్పించిన అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను అధికారులు పంపిణీ చేశారు. ద్రవిడ యూనివర్సిటీ విశ్రాంత చాన్సలర్ ఆచార్య కె.ఎస్.చలం.. అంబేడ్కర్ రచించిన సామాజిక న్యాయం గురించి వివరించారు. ఏయూ ఆంత్రోపాలజీ హెచ్‌వోడీ ఆచార్య సత్యపాల్ అంబేడ్కర్ విద్యా విశేషాలపై ప్రసంగించారు.

# అంగన్వాటీల సంబరాలు

**విశాఖపట్నం** ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలమైన నేపథ్యంలో అంగన్వాడీల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.ఈ మేరకూ విశాఖలో అంగన్వాడీలు సంబరాలు చేసుకున్నారు.కేక్ కట్చేసి స్వీట్లు పంచుకున్నారు.

అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లన్నిటినీ పరిష్కరించేందుకు ప్రభుత్వం ఒప్పుకోవడం హర్షణీయమన్నారు. ముఖ్యంగా అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం, జీవిత బీమా గ్రాట్యూటీ సౌకర్యం కల్పించడం, మినీలను రెగ్యులర్ చేస్తామని హామీ ఇవ్వడం గొప్ప పరిణామమన్నారు.అంగన్వాడీల వేతనాలు పెంపు అంశంపై మరో రెండు, మూడు రోజుల్లోనే స్పష్టమైన హామీతోపాటు, అధికారక ప్రకటన కూడా వెల్లడిస్తామంటూ ప్రభుత్వం ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు.

# ఉనికి కోసమే బీఆర్ఎస్, బీజేపీ ఆరాటం

**కరీంనగర్** తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఉందని, ఎవరో కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ప్రజలు మాకు ఎన్నిరోజులు అవకాశమిస్తే అన్ని రోజులు అధికారంలో ఉంటామని కరీంనగర్ లో తెలిపారు. ఉనికి కోసమే బిఆర్ఎస్ బిజెపి ఆరాట పడుతున్నాయని విమర్శించారు. వారు ఎన్ని ప్రయత్నాలు చేసిన పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ సాధిస్తుందని కరీంనగర్ లో స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురి కి వెళ్తు కరీంనగర్ లో కాంగ్రెస్ కార్యకర్తలు స్వాగతం పలికారు. మీడియాతో శ్రీధర్ బాబు మాట్లాడుతూ మేడిగడ్డ నాణ్యత ప్రమాణాల విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలియడమే కాకుండా దానికి సంబంధించిన నివేదికను కూడా ప్రభుత్వం రూపొందిస్తున్నారు. ప్రస్తుతం అన్ని జిల్లాల ఐటి టవర్లతో పాటు మూడంచెల విధానంలో జిల్లా స్థాయి తర్వాత ఉన్న పెద్ద పట్టణాల్లో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వాలు చేసిన మంచిని కొనసాగిస్తాం?దావోస్ లో వచ్చిన పెట్టుబడులపై బిఆర్ఎస్ వ్యాఖ్యలు అర్థరహితన్నారు. అలాగని ఆ పని మేమే చేశామని బిఆర్ఎస్ చెప్పుకుంటే అవివేకంగా ఉంటుందన్నారు.

# కొత్తపల్లిలో కుక్కల బెడద వినూత్న నిరసనకు దిగిన బాధితుడు

**కరీంనగర్** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి లో ఒకరు వినూత్న నిరసనకు దిగారు. కుక్కదాడిలో చనిపోయిన కోడిని మున్సిపల్ ఆఫీసులో కమిషనర్ చాంబర్ డోర్ కు వేలాడదీసి నిరసన చేపట్టాడు. ఇంటిలోకి వెళ్లి కోడిపై కుక్కదాడి చేసి చంపివేసిందని కొత్తపల్లికి చెందిన డాక్టర్ అజీజోద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో కుక్కలు బెడద ఉందని.. దీనిపై అనేక సార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన కరువైందని ఆరోపించారు. మేకలు, గొర్లు, చిన్నారులపై అనేక సార్లు కుక్కలు దాడి చేసిన సందర్భాలున్నాయని గుర్తు చేశారు. మున్సిపల్ అధికారులు స్పందించక పోవడంతో ఇలా నిరసన చేపట్టాల్సి వచ్చిందన్నారు.

# హామీలు అమలు చేస్తాం



**హైదరాబాద్** ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ తెలంగాణ లో జనాభా 85 శాతం వున్నారు. ఆ యా వర్గాలకు ఎన్నికలలో లో ఇచ్చిన వాగ్దానాలు వాళ్ల అభివృద్ధి గురించి పూర్తి చేయడం మా భాద్యత అని రాష్ట్ర ప్రభుత్వ ఎస్సి, ఎస్టీ, బిసి మైనారిటీ వర్గాల సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో హామీ లు ఇస్తే అవి కచ్చితం గా అమలు కావాలి. మేం ఇచ్చిన హామీ ల మీద, మా నలుగురు చైర్మన్ లతో చర్చించడం జరిగింది. ఎస్సీ డిక్లరేషన్, ఖర్గే, , బీసీ డిక్లరేషన్ కర్ణాటక సీఎం సిద్దరామయ్య, మైనారిటీ డిక్లరేషన్ సల్మాన్ కుర్షీద్ విడుదల చేశారు. వాటితో సహా, 6 గ్యారంటీస్ 100 డేస్ లో ఎలా పూర్తి చేయాలి అనే అంశం పై రివ్యూ చేసుకున్నాం. రేపు ఎల్లుండి ఛార్జ్ తీసుకున్న తర్వాత వివిధ శాఖల కార్యదర్శులని పిలిచి మాట్లాడుతా. బడ్జెట్ లో మేం పెట్టాలి? అవి ఆఫీసర్స్ పెడుతున్నారా లేదా అనే విషయం సమీక్షిస్తా. పార్టీ పరం గా మేము, ప్రభుత్వం నుండి భట్టి చేస్తాం . 4 కులాల దగ్గరికి ఎలా పోవాలి చర్చినామని అన్నారు.

# హెచ్ ఎం డి ఏ మాజీ డైరెక్టర్ ఇంటిపై ఏసీబీ సోదాలు

**హైదరాబాద్** హెచ్ఎం డీయే మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ ఇంటి పై ఏసీబీ దాడులు జరిపింది. ఆదాయం మించి ఆస్తుల కేసు నమోదు చేసి సోదాలు చేస్తున్నారు ఏసీబీ అధికారులు. .బాలకృష్ణ ఇల్లు, బంధువులు, కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నారు. పదవిని అడ్డం పెట్టుకొని కోట్ల రూపాయలు సంపాదించినట్లుగా ఏసీబీ అనుమానిస్తోంది

# ఓయూలో విద్యార్థుల అందోళన

**హైదరాబాద్** ఉస్మానియా యూనివర్సిటీలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ఎదుట నిరసన ఆందోళన కు దిగారు. పార్ట్ టైం లెక్చరర్ నియామకాలలో కళాశాల ప్రిన్సిపాల్, ఓ ఎస్ డి అవినీతికి పాల్పడ్డారని తమకు కావాల్సిన వారికి ఉద్యోగాలు ఇచ్చారని విద్యార్థులు మండిపడ్డారు. తక్షణమే ప్రిన్సిపాల్ ని, ఓ ఎస్ డి ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే వీసీ ఆఫీసు ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# పక్కా వ్యూహంతో ఉప్పల్ మైదానంలోకి రోహిత్ శర్మ

**హైదరాబాద్** భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఉప్పల్ స్టేడియంలో మీడియాతో మాట్లాడారు. ఇంగ్లాండ్ తో జరిగే టెస్ట్ సిరీస్ లో రాణిస్తాం. అద్భుతమైన ప్రదర్శనతో సిరీస్ కైవసం చేసుకుంటాం. రెండు మాసాలుగా మా ప్లేయర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. ఇంగ్లాండ్ జట్టులో బలమైన ఆటగాళ్ళు ఉన్నారు.. తక్కువ అంచనా వేయలేం. పక్కా వ్యూహంతో ఉప్పల్ మైదానంలోకి దిగుతామని అన్నారు.టెస్ట్ సిరీస్ లో అనేక మార్పులు సంతరించుకున్నాయి. 20 ఏళ్ల టెస్ట్ మ్యాచ్ కి... ఇప్పుడు జరుగుతున్న టెస్ట్ మ్యాచ్ లకు చాలా వ్యత్యాసం ఉంది. విరాట్ దూరం అవ్వడం లోటే. జట్టులో స్థానం కోసం యువ ఆటగాళ్లను పరిగణిస్తాం. సీనియర్లకు కూడా తలుపులు ముసుకు పోలేదు. మూడో స్పిన్నర్ గా అక్షర్, కుల దిప్ లలో ఎవరిని అదించాలన్నది తల నొప్పే. పరిస్థితులకు అనుగుణంగా ఎవ్వరినీ అదించిచేది నిర్ణయిస్తాం. సిరాజ్ గత కొంత కాలంగా నిలకడగా రాణిస్తున్నారు... మా జట్టులో ఆయన ఒక కీలక బౌలరని అన్నారు.

# తను పార్టీ మారుతున్నట్లు వస్తున్న కథనాలు అవాస్తవం

**- ఖండించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి**



**హైదరాబాద్ :** తను పార్టీ మారుతున్నట్లు వస్తున్న కథనాలు అవాస్తమని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు మీడియా సమావేశంలో మాట్లాడారు. మెదక్ జిల్లా సమస్యలు వివరించేందుకే నిన్న సీఎం రేవంత్‌రెడ్డి ని కలిశామన్నారు. పార్టీ మారుతున్నారని కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరి వరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తామని స్పష్టం చేశారు.కాగా, స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ (ఎస్‌డీఎఫ్) ఇవ్వాలని ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎస్‌డీఎఫ్‌తోపాటు ప్రొటోకాల్ ఉల్లంఘన, గన్‌మెన్ల కుదింపు తదితర అంశాలను సీఎం దృష్టికి తీసికెళ్లినట్టు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మీడియాకు వివరించారు. ఎస్‌డీఎఫ్ అర్ధాంతరంగా నిలిపివేయడం వల్ల అభివృద్ధి పనులు జరగడం లేదని పేర్కొన్నారు.ప్రొటోకాల్ పాటించకుండా తమను ఇబ్బంది పెడుతున్న విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు వివరించారు. సీఎంను కలిసిన వారిలో తనతోపాటు పటాన్‌చెరు ఎమ్మెల్యే గుడెం మహిపాల్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఉన్నారని చెప్పా రు. అంతకుముందు గన్‌మెన్ల కుదింపు అంశాన్ని ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డిని కలిసి వివరించినట్టు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

# ఎన్నికలకోసమే రాజీనామా అమోదించారు

**విశాఖపట్నం** రాజ్యసభ ఎన్నికల కోసమే తన రాజీనామాను ఇప్పుడు ఆమోదించారని టిడిపి నేత గంటా శ్రీనివాసరావు ఆరోపించారు. విశాఖలో ఆయన మాట్లాడారు. తనపై ఉన్న కేసుల వల్లే విశాఖ స్టీల్ప్లాంట్ కోసం ప్రధానితో జగన్ మాట్లాడలేదని, ఆయన చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే స్టీల్ప్లాంట్కు ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు.

విశాఖ స్టీల్ప్లాంట్ కోసం 2021 ఫిబ్రవరిలో స్పీకర్ ఫార్మాట్లో రాజీనామా చేశానని, దీనిని ఆమోదించాలని గతంలో పలుసార్లు స్పీకర్ను కోరానని అన్నారు. ఉప ఎన్నిక భయంతోనే ఇన్నాళ్లు ఆమోదించలేదని, రాజ్యసభ ఎన్నికల కోసమే ఇప్పుడు ఆమోదించార ని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిలిన దెబ్బ జగన్కు గుర్తుందని, రాజీనామాలే కాదు.. అంతకు మించిన త్యాగాలకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# కుమ్మక్కు రాజకీయాలు నడుస్తున్నాయి

**విశాఖపట్నం** రాష్ట్రంలో కుమ్మక్కు రాజకీయాలు నడుస్తున్నాయని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. పాలకపక్షం, ప్రతిపక్షం భాజపాతో ములాఖత్ అయ్యాయని ఆరోపించా రు. విశాఖలో పార్టీ కార్యకర్తల సమా వేశంలో ఆమె మాట్లాడారు.బీజేపీ వైకాపా కంటికి కనిపించని పొత్తు పెట్టుకుందని, రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్ మాట్లాడారని,అధికారంలోకి వచ్చా క దానిపై పోరాటమే లేదని, విశాఖకు ఏం చేశారు? రైల్వే జోన్ కూడా ఇవ్వలేదని,గంగవరం పోర్టులో రాష్ట్ర వాటాను అప్పనంగా ఇచ్చేశారని మండిపడ్డారు.విశాఖ ఉక్కు కార్మాగారానికి తూట్లు పొడుస్తు న్నారని,స్టీల్ప్లాంట్ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్వీర్యం చేశాయని, ఇప్పుడున్న ప్రభు త్వం పోవాలి.. కాంగ్రెస్ రావాలని పిలుపునిచ్చారు.

# కుప్పంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి షాక్ ఇచ్చిన కేడర్

**చిత్తూరు** చిత్తూరు జిల్లా కుప్పం పర్యటనకు వెళుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వి.కోటలో సమీపంలో పార్టీ కార్యకర్తలు అడ్డుకున్నారు. గత నాలుగున్నర సంవత్సరాల నుంచి తమ నీళ్ల బిల్లులు చెల్లించలేదంటూ పెద్దిరెడ్డి కాన్వాయ్ ని అడ్డుకున్నారు. 20 కోట్ల రూపాయలు నీటి బిల్లులు చెల్లించాలి. ఎప్పుడూ ఎదోఒకటి చెప్పి తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు సొంత పార్టీ కార్యకర్తలు.

# ఇరిగేషన్, జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలి .



**నాగర్ కర్నూల్** నాగర్ కర్నూల్ జిల్లా ఇరిగేషన్, జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఉదయం ఐ.డి. ఒ.సి. కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్, రెవెన్యూ, జాతీయ రహదారి ఇంజనీర్లు, అధికారులతో భూసేకరణ, ఇరిగేషన్ పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు.ఎస్.ఎల్.బి.సి, పాలమూరు రంగారెడ్డి, ఉమామహేశ్వర రిజర్వాయర్, దిండి బ్యాలెన్సింగ్ రిజర్వయర్, జాతీయ రహదారి పనులకు సంబంధించి, భూసేకరణ కారణంగా నిలిచిపోయిన పనులు, పునరావాస కేంద్రాల పురోభివృద్ధి, ఇతరత్రా సమస్యల పై చర్చించి పలు సూచనలు చేశారు. పబ్లికేషన్స్, అడ్మిన్ కు సంబంధించిన బడ్జెట్ ఈ.ఎన్.సి. నుండి విడుదల చేయించాలని ఇరిగేషన్ అధికారులను సూచించారు.అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించి ప్యాకేజ్ 29 కింద అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్యాకేజ్ 30 కి సంబంధించి డి.పి.ఆర్ ప్రకారం అమొదిత అలైన్మెంట్ ప్రకారం పనులు కొనసాగించాలని సూచించారు. మార్కండేయ రిజర్వాయర్ పై సమీక్షిస్తూ భూసేకరణ పనులు పి.ఎన్. స్టేజ్ లో ఉన్నవాటిని అవార్డ్ స్టేజ్ కి తీసుకురావాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు.దిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సంబంధించి నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న ముంపు బాధితుల కొరకు వారికి దగ్గరనే ఉన్న నల్గొండ జిల్లాలో పునరావాసం కల్పించేందుకు స్థలం కేటాయిస్తే ముంపు బాధితులతో మాట్లాడి తరలించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంలో నల్గొండ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లాకు సంబంధిన ఈ. ఈ ఇరిగేషన్ ను సూచించారు.

నాగర్ కర్నూల్ జిల్లాలో కల్వకుర్తి నుండి నంద్యాలకు వెళ్లే జాతీయ రహదారి జిల్లాలో 79.3 కిలోమీటర్లు మేరకు సాగనున్న రహదారి విస్తీర్ణ పనులకు 110 హెక్టార్ల భూసేకరణ కావలసి ఉండగా ఇప్పటివరకు 60 హెక్టార్ల భూ సేకరణ అవార్డు కాగా, ఇంకా కావలసిన 50 హెక్టార్ల భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేసి అందించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాకు మంజూరైన జాతీయ రహదారి వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ ఇతరత్రా పనుల విషయంలో ఎప్పటికప్పుడు రెవిన్యూ, ఇరిగేషన్, జాతీయ రహదారి శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, పాలమూరు రంగారెడ్డి ఎస్సి సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి నాగర్ కర్నూల్ ఆర్డిఓ రామ్ రెడ్డి, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, అచ్చంపేట ఆర్డిఓ గోపిరామ్, కొల్లాపూర్ ఆర్డిఓ నాగరాజ్, ఇరిగేషన్ ఈఈలు మురళి, సంజీవరావు, జాతీయ రహదారి ఈఈ కల్వకుర్తి రాజేందర్, డి పి ఆర్ ఓ సీతారాం, వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులఏఈలు, డిఈలు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేగ నియంత్రణ పాటిస్తూ వాహనాన్ని నడపాలి




**మంథని** అతివేగం తో కాకుండా వేగ నియంత్రణ పాటిస్తూ వాహనాన్ని నడపాలని ఆర్టీసీ డ్రైవర్లకు పెద్దపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాసరావు సూచించారు.

బుధవారం డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా మంథని డిపోలో, బస్టాండ్ లో మంథని డిపో మేనేజర్ రాజశేఖరం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథి గా పెద్దపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాసరావు హాజరయ్యారు. ఆర్టీసీ డ్రైవర్ల కు శుభాకాంక్షలు తెలిపారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో డ్రైవింగ్ చేయడం డ్రైవర్లకు చాలా కష్టం గా మారిన క్లిష్ట పరిస్థితుల్లో ఎంతో జాగ్రత్త గా డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చెరవేస్తున్న ఆర్టీసీ బస్ డ్రైవర్ల కు, ఆటో డ్రైవర్లకు గులాబీ పువ్వులు అందించి అభినందించారు.

ఈ సందర్భంగా ఎంవిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ మూల మలుపుల వద్ద జాగ్రత్త గా డ్రైవింగ్ చేయాలని, ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ముందు వాహనము లను గమనించాలని సలహాలు అందించారు.ఈ కార్యక్రమం లో మంథని డిపో మేనేజర్ రాజశేఖరం, ఏఎంఎఫ్ రామస్వామి, ఆర్ హెచ్ సి వెంకటేశ్వర్లు, ఎస్డిఐ గోపాల్, బస్టాండ్ కంట్రోలర్ కర్కా కొండల్ రెడ్డి తో పాటు బస్ డ్రైవర్లు , ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మమతా బెనర్జీకి ప్రమాదం

తెలుస్తోంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించడం కోసం తూర్పు బర్ధమాన్ వెళ్లారు. సమీక్ష అనంతరం అక్కడనుండి వాయు మార్గంలో ఆమె కలకత్తా రావాల్సి ఉండగా వాతావరణ అనుకూలించకపోవడంతో రోడ్డు మార్గం నుంచి ప్రయాణం చేశారు. అక్కడ వర్షం కురుస్తున్న క్రమంలో హెలికాప్టర్ ప్రయాణం చేసేందుకు వీలు లేకపోవటంతో రోడ్డు మార్గాన బయలుదేరారు.

వర్షం తో పాటు పొగ మంచు ఎక్కువగా ఉండడంతో రహదారి మార్గంలో కూడా వాహనాలు దగ్గరకు వచ్చేవరకు కనిపించని పరిస్థితులలో ఈ రోడ్డు ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది. దట్టమైన పొగ మంచు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో మమతా బెనర్జీ వాహన డ్రైవర్ సడన్ గా కారుకు బ్రేకులు వేశాడు.దీంతో ముందు సీట్లో కూర్చున్న సీఎం మమతా బెనర్జీ విండ్ షీల్డ్ కు ఢీకొనడంతో ఆమెకు స్వల్ప గాయమైనట్టు అధికారులు వెల్లడించారు.దీంతో వెంటనే మమతా బెనర్జీని మరో వాహనంలో కోల్ కత్తాకు తరలించినట్టు అధికారులు చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయం కావడంతో అధికారులు, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పశ్చిమ బెంగాల్ నుంచి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని, కాంగ్రెస్ పార్టీతో తమకు ఎలాంటి సంబంధాలు లేవని వెల్లడించి ప్రతిపక్ష ఇండియా కూటమికి మమతా బెనర్జీ షాక్ ఇచ్చిన కొద్దిసేపటికే సీఎం మమతా బెనర్జీ కారు రోడ్డు ప్రమాదానికి గురైంది.

# తెలంగాణలో రుణమాఫీ, గ్యారంటీల అమలు

### బడ్జెట్ సమావేశాలు

డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్తు శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క కూడా వివిధ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆయా శాఖలు, పథకాలవారీగా ప్రతిపాదనలు పక్కాగా ఉండాలని చెబుతున్నారు. ఇలాంటి జాగ్రత్తల నేపథ్యంలో ఈసారి బడ్జెట్ వాస్తవాల ఆధారంగా ఉంటుందని భావిస్తున్నారు. అనవసరంగా వ్యయాలను పెంచి, భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టకుండా వాస్తవ రాబడులను పక్కాగా అంచనా వేసి బడ్జెట్‌ను పెట్టనుంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే అన్ని శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ రాబడుల శాఖలను కూడా పక్కాగా అంచనా వేయాలని చెప్పారు. ఆరు గ్యారెంటీలకు బడ్జెట్‌లో పెద్దపీట వేయనున్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై గత డిసెంబరులో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. బడ్జెట్ సమావేశాల్లోనూ బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకాన్ని మరోసారి ఎండగట్టడానికి సిద్ధమవుతున్నారు.

### అమలు పై కసరత్తు

ఇక, ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ కింద వ్యయ పరిమితి రూ.10 లక్షలకు పెంపు వంటి కార్యక్రమాలను ఇప్పటికే ప్రారంభించింది. మిగతా వాటిని వంద రోజుల్లో అమలు చేసి తీరుతామని ప్రకటించింది. ఈ దృష్ట్యా వీటికి తాజా బడ్జెట్‌లో నిధులను కేటాయించనుంది. ఫిబ్రవరి నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రైతు బంధు నిధుల జమ కొనసాగుతోంది. రైతు రుణమాఫీ పైన ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు నిధుల పైన ప్రభుత్వం బడ్జెట్ వేళ స్పష్టత ఇవ్వనుంది. అదే విధంగా మిగిలిన గ్యారంటీల అమలు పైన ప్రభుత్వం స్పష్టత ఇస్తూనే మార్చి నుంచి సాధ్యమైన మేర అమలు దిశగా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి తొలి వారంలో గ్యారంటీల అమలు పైన ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# షర్మిలతో కాంగ్రెస్ డర్టీ పాలిటిక్స్

ఆ పార్టీకి మరోసారి దేవుడు కచ్చితంగా గుణపాఠం చెబుతాడని అన్నారు.

### టీడీపీ, జనసేనలే మా ప్రత్యర్థి

ఆంధ్రప్రదేశ్ లో జాతీయ పార్టీలకు చోటే లేదన్నారు సీఎం జగన్మోహన్ రెడ్డి.. తెలుగుదేశం, జనసేన పార్టీలతోనే తమకు పోటీ అన్న ఆయన సర్వే ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ప్రజా వ్యతిరేకత ఉన్న నేతలకు టికెట్లు ఇవ్వలేదని, రాష్ట్ర ప్రజలంతా తమ వైపే ఉన్నారని స్పష్టం చేశారు. రాష్ట్రం కోసమే కేంద్ర ప్రభుత్వం సఖ్యతగా ఉన్నామని జగన్ వెల్లడించారు.

### 99% హామీలన్నీ నెరవేర్చాం

తమ ప్రభుత్వానికి మంచి పేరు ఉన్నా కూడా అక్కడ ఉండే స్థానిక ఎమ్మెల్యేలకు చెడ్డపేరు రావడంతో అది పార్టీ పడుతోందన్నారు. ఈ కారణంగానే ఎమ్మెల్యేలను మార్చుతున్నట్లు జగన్ తెలిపారు. తాము తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తన వల్ల మేలు జరిగిందని భావిస్తే ఓటు వేయాలని ధైర్యంగా అడుగుతున్నట్లు చెప్పారు. మేనిఫెస్టోలో ఇచ్చిన 99% హామీలన్నీ నెరవేర్చామన్న సీఎం జగన్, ప్రస్తుతం ప్రతి గ్రామానికి సచివాలయం ఉందన్నారు. ప్రతి గడపకు వాలంటరీ వ్యవస్థ ఉందని, ఇది చేశామని గర్వంగా చెప్పుకుంటానన్నారు. విద్య, వైద్యం, పరిపాలనా రంగాల్లో పెను మార్పులు తీసుకు వచ్చామని సీఎం జగన్ చెప్పారు. వివక్ష లేకుండా అవినీతిరహితంగా, పారదర్శకంగా అర్హత ఉన్న వారికి అన్నీ పథకాలు అందించామని స్పష్టం చేశారు.

# సీఎం అయ్యాక జగనన్న గారు ఏం చేశారు?

ఉండగా ప్రత్యేక హెూదా కోసం జగనన్న గారు ఎన్నో మాటలు చెప్పారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ప్రత్యేక హెూదా కోసం మూకమ్మడిగా రాజీనామాలు చేద్దామని జగనన్న గారు చెప్పారని, 25 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా తీసుకువస్తామని చెప్పిన జగనన్న గారు ఎందుకు ఆ మాట నిలబెట్టుకోలేకపోయారని షర్మిల ప్రశ్నించారు.

ఎన్నికల్లో స్పెషల్ స్టేటస్ నినాదంగా ఎత్తుకొని జగనన్న గారు పోటీ చేశారని షర్మిల పేర్కొన్నారు. జగనన్న గారు చెప్పిన ఈ మాటలన్నీ అవాస్తవమా.? అని ఆమె ప్రశ్నించారు. ఒక్కసారి కూడా బిజెపిని స్పెషల్ స్టేటస్ కోసం జగనన్న గారు ప్రశ్నించలేదని షర్మిల ఆరోపించారు. రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్, స్పెషల్ ప్యాకేజీ కూడా లేకుండా పోయిందని షర్మిల విమర్శించారు.

### రాష్ట్రంలో కుమ్మక్కు రాజకీయాలు

అధికార, ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆంధ్ర రాష్ట్రంలో కుమ్మక్కు రాజకీయాలు నడుస్తున్నాయని ఆరోపించారు. బీజేపీతో టీడీపీ, వైసీపీ కుమ్మక్కయ్యాయన్నారు. బీజేపీతో చంద్రబాబువి బయటకు కనిపించే పొత్తులని, వైసీపీవి కనిపించని పొత్తులన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అధికార ప్రతిపక్షాలు రెండు మోసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని కంపెనీలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా కట్టబెడుతున్నారన్నారు. గంగవరం పోర్టును 600 కోట్లకు అదానీకి అమ్మేశారన్నారు.

30 ఏళ్ల లీజు తర్వాత గంగవరం పోర్ట్ ప్రభుత్వ పరం కావాల్సి ఉందని, కానీ ప్రభుత్వం ఆదానికి అమ్ముతోందని ఆరోపించారు. నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వ వాటా 10 శాతం తక్కువకు అమ్మేశారని విమర్శించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయడం ఒక కుట్ర అని షర్మిల ఆరోపించారు. ఇందిరమ్మ హయాంలో ఏర్పడిన విశాఖ స్టీల్ ను అమ్మే ప్రయత్నం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దీన్ని కాపాడుతుందని స్పష్టం చేశారు. వైఎస్సార్ హయాంలో మూడు మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన స్టీల్ ప్లాంట్ ను ఏడు మిలియన్ టన్నుల ఉత్పత్తి కి పెంచారని వెల్లడించారు.

నష్టాల సాకు చూపి ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని, ఇది తగదన్నారు. విశాఖకి రైల్వే జోన్ , ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని, బిజెపి రాష్ట్రాన్ని ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు.రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, అధికారంలోకి వచ్చిన వెంటనే విభజన హామీలను అమలు చేయడంతో పాటు స్టీల్ ప్లాంట్ ను పరిరక్షిస్తామని స్పష్టం చేశారు. బీజేపీకి తొత్తులుగా ఉన్న వైసీపీ, టీడీపీ లను ఓడగొట్టాలని, అంతవరకు క్యాడర్ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

### భారీగా తరలివచ్చిన కార్యకర్తలు

షర్మిల పర్యటన సందర్భంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా కార్యకర్తల కోలాహలం కనిపించింది. సుమారు 10 ఏళ్ల తర్వాత భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పార్టీ సమావేశానికి హాజరయ్యారు. వివిధ పార్టీలకు చెందిన సుమారు వందమంది నాయకులు కార్యకర్తలు షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో వైసీపీకి చెందిన కొయ్యి ప్రసాద్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు ఉన్నారు. షర్మిల ప్రసంగిస్తున్న సేపు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈలలు వేస్తూ సందడి చేశారు.

# ఇదేనా ఫ్రెండ్లీ పోలీసింగ్.?

ఆపేయటంతో పెద్ద ప్రమాదమే తప్పింది.కాగా ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీంతో ఈ ఘటన ఇప్పుడు వివాదాస్పదమవుతోంది. ఒక విద్యార్థి నాయకురాలి పట్ల ఇంత దారుణంగా ప్రవర్తించాలా అని విద్యార్థులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంచెం కూడా కనికరం లేకుండా జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లటమేంటని మండిపడుతున్నారు. ఫ్రెండ్లీ పోలీసులమని చెబుతూ ఇలా కర్కషంగా వ్యవహరించటంపై సోషల్ మీడియాలో నిప్పులు చెరుగుతున్నారు. ఇదే విషయంపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా స్పందించారు. పోలీసులపై, ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రైతుబంధు పడని వారు వీళ్ళని ఏ చెప్పుతో కొడతారో

మేస్త్రి దావోస్ లో చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రైతుబందు పడలేదంటే చెప్పుతీసుకొని కొడతా అంటున్నారు. రైతుబందు పడని వారు వీళ్ళని ఏ చెప్పుతో కొడతారో మీ ఇష్టం.రైతులు ఇప్పటికే మంట మీదున్నారు. క్వింటాలు మద్దతు ధర ఇచ్చే పరిస్థితి లేదు. గుంపు మేస్త్రి ఇది వరకు పని చేసిన తెలివి లేదు. ఈ ప్రభుత్వం 45 రోజుల్లోనే చాలా మందిని శత్రువులను చేసుకుంది. గుంపు మేస్త్రి పాలనలో ప్రజలు క్యూ కడుతున్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలు గొడవకు దిగుతున్నారు. హామీ ఇచ్చే ముందు ఆర్టీసీ గురించి ఆలోచించలేదు. ప్రయాణికుల ఇబ్బందులపై మంత్రి పొన్నం సమాధానం ఇవ్వాలి. ఆటో డ్రైవర్ లు ఆకలితో అలమటిస్తున్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ఎప్పుడు అమలు చేస్తారు? కాంగ్రెస్ కు వంద రోజుల సమయం ఇస్తున్నాం. కాంగ్రెస్ 420 హామీల గురించి మాట్లాడుదాం. అదానీ మోదీ మనిషి అని కేసీఆర్ తెలంగాణలో అడుగు పెట్టనివ్వలేదు. రేవంత్ రెడ్డి ఎక్ నాథ్ షిండే అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆయనకు ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్నాయి. ఆయన ఏమైనా చేస్తారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బీజేపీ, కాంగ్రెస్ కలిసి పని చేస్తున్నాయి. గత ఎన్నికల్లో తెలంగాణ నుంచి నలుగురు బీజేపీ ఎంపీలు గెలిచారు. బీజేపీ వచ్చిన తరువాత బొట్టు పెట్టడం నేర్చుకున్నామా గుడిలోకి వెళ్లడం వాళ్లు మనకు నేర్పారా? మనం హిందువులం కాదా.? బీజేపీ వాళ్లు దేవుడితో రాజకీయం చేస్తున్నారు. కరీంనగర్ కి సంజయ్ ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి. మేం బహిరంగ చర్చకు సిద్ధం. వినోద్ కుమార్.. బహిరంగ చర్చకు వస్తారు. ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాం. బండి చేతగాని మనిషి" అని కేటీఆర్ అన్నారు.

# నిధులు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేసిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల** పట్టణంలోని పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం అలాగే అప్పటి దేవదాయ శాఖ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో నిర్మితమైనటు వంటి టిటిడి కళ్యాణ మండపం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలంటూ బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు వినతిపత్రం అందజేశారు

. జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి దర్శనర్థం ఈరోజు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబుతో కలిసి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రాగ ఈ వినతి పత్రం అందజేశారు.. ఈ మేరకు త్వరలో నిధులు విడుదల చేయాలని కోరినట్లు జువ్వాడి నర్సింగరావు తెలిపారు.

వారి వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎంఏ నయిం, కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, సదుల వెంకటస్వామి, వసీద్, శ్రీరాముల అమరేందర్, నేమూరి భూమయ్య, సంతోష్ రావు ,అయిండ్ల గణేష్, విరవత్రిని దశరథం, తునికి సాయి తదితరులు ఉన్నారు..

# శ్రీవారిని దర్శించుకున్న పల్లంరాజు

**తిరుమల** తిరుమల శ్రీవారిని మాజీ మంత్రి పల్లంరాజు దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల పల్లంరాజు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి షర్మిల రాక పూర్వవైభవాన్ని తీసుకొస్తుందని చెప్పారు.

# బిజెపి కట్టు బానిస మందకృష్ణ మాదిగ

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించెడి లేదు - టిఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పోకల కిరణ్ మాదిగ హెచ్చరిక**

**హైదరాబాద్ :** బిజెపి కట్టు బానిసగా మారిన మందకృష్ణ మాదిగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించెడి లేదని టిఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పోకల కిరణ్ మాదిగ హెచ్చరించారు.బుధవారం బర్కత్ పుర లోని సామాజిక భవన్లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ పేరుతో వివిధ రాజకీయ పార్టీలను, అనేక సామాజిక వర్గాల వారిని మాదిగ జాతి బిడ్డలను అడ్డం పెట్టుకొని మందకృష్ణ మాదిగ బ్లాక్ మెయిల్ చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అదేవిధంగా 30 సంవత్సరాలుగా మాదిగ జాతిని అధికారానికి భవిష్యత్తు అవకాశాలకు దూరం చేసిన ద్రోహి అని మండిపడ్డారు.ప్రతి ఎలక్షన్ రాగానే బిజెపికి కట్టు బానిసలా పని చేసే మందకృష్ణ మాదిగ సామాజిక న్యాయం గురించి మరియు మాదిగలకు జరిగే అన్యాయాల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని గుర్తు చేశారు.అదేవిధంగా మాదిగ జాతి పట్ల ఏ మాత్రం ప్రేమ చిత్తశుద్ధి ఉంటే తాను పెట్టిన పార్టీ ద్వారా మాదిగ జాతికి అవకాశాలు కల్పించి రాజకీయంగా సామాజిక న్యాయం చేయవచ్చు కదా? కానీ తనను మాదిగలు నమ్మరు అనే విషయాన్ని పసిగట్టిన మందకృష్ణ ప్రతి ఎలక్షన్ రాగానే కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ బ్లాక్ మెయిల్ చేస్తూ తన వ్యక్తిగత ఎదుగుదల కోసం జాతిని వాడుకుంటున్నారనే విషయాన్ని గుర్తు చేశారు.కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఏజెంట్ లా పనిచేసిన కృష్ణ మాదిగను కాదని అక్కడ ఉన్న మాదిగలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు.ఈ మధ్యకాలంలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి బానిసల పని చేసినటువంటి మందకృష్ణ మాదిగకి బుద్ధి చెబుతూ మాదిగలంతా కాంగ్రెస్ వైపు నిలబడి కాంగ్రెస్ను అధికారంలోకి తెచ్చిన విషయం అందర్పికి తెలుసునన్నారు. కేవలం తెలుగు రాష్ట్రాల్లో అడ్రస్ లేనటువంటి బిజెపి పార్టీని అడ్డం పెట్టుకుని మాదిగల బిడ్డల భవిష్యత్తును సర్వనాశనం చేస్తూ పైగా కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డిని విమర్శిస్తూ సలహాలు ఇచ్చే నైతిక హక్కు మందకృష్ణకి లేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మాదిగల పక్షాన కష్టపడి తెలంగాణలో అధికారంలోకి తెచ్చిన మేము ఈ ప్రభుత్వంలో మాదికులకు ఏ విధంగా న్యాయం జరగాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి ప్రభుత్వానికి సలహాలు గాని సూచనలు గాని ఇవ్వడానికి మేమున్నామని పోకల కిరణ్ గుర్తు చేశారు. నీకు చేతనైతే బిజెపి పార్టీ ద్వారా మాదిగలకు కేంద్ర ప్రభుత్వంలో తెలుగు రాష్ట్రాల నుండి బిజెపిలో ఉన్న నీతో సహా మాదిగ జాతి నాయకులకు రాజ్యసభ ఇప్పించి కేంద్ర మంత్రిని చేయాలని..అదేవిధంగా రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో అత్యధిక పార్లమెంట్ స్థానాల్లో మాదిగలకు అధిక సీట్లు ఇప్పించే దమ్ము మందకృష్ణకు ఉన్నదా? సవాల్ చేశారు. అంతేకానీ మాదిగల పట్ల ఎంతో చిత్తశుద్ధి కలిగిన రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, కొప్పుల రాజు లాంటి సామాజిక స్పృహ కలిగిన నాయకులను విమర్శిస్తే టిఎంఆర్పిఎస్ తెలంగాణ మాదిగలు సహించరని నీ బ్లాక్మెయిలింగ్ రాజకీయాలు మానుకోకపోతే మాదిగల ఆగ్రహాన్ని గురికాక తప్పదని హెచ్చరించారు.ఇంకా నీ బ్లాక్ మెయిల్ ఉద్యమాలకు మాదిగలు స్పందించి వినే పరిస్థితిలో లేరనే విషయం కర్ణాటక తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో తేటతెల్లమైంది అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు.వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానన్న బిజెపిని నేటికీ అడగలేక బిజెపి ఓట్ల యంత్రంగా భ్రమలో పనిచేసే నీకు కాంగ్రెస్ పార్టీని అడిగే అర్హత లేదన్నారు.సామాజిక న్యాయం అంటే 30సంవత్సరాలుగా మాదిగ జాతిని అడ్డం పెట్టుకుని ఏబిసిడి వర్గీకరణ పేరుతో రాత్రులనగా పగలనకా భార్యా పిల్లలను వదిలేసి శ్రమించిన ఏ ఒక్క కార్యకర్తను కనీసం హాస్పటల్లో పడుకుంటే పరామర్శించలేని నీకు సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత ఉన్నదా ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.30 సంవత్సరాలుగా మాదిగ జాతి కోసం నిరంతరం శ్రమించి అనేక కేసులు జైలు జీవితం అనుభవించి త్యాగాలు చేసిన కార్యకర్తలకు నేటికీ భార్య పిల్లలకు పట్టెడు అన్నం పెట్టుకోలేని స్థితికి దిగజారితే మీరు మాత్రం కోట్ల రూపాయలు బ్లాక్మెయిలింగ్ ద్వారా సంపాదిస్తుంది నిజం కాదా దీనిని సామాజిక న్యాయం అనవచ్చా నీకు నిజంగా చీము నెత్తురు ఉంటే నీలో మా మాదిగ జాతి నెత్తురు ప్రవహిస్తే వెంటనే మాదిగల క్షమాపణ చెప్పి బిజెపి కార్యకర్తగా ప్రశ్నిస్తే మేము స్వాగతిస్తాం కానీ మాదిగలను అడ్డం పెట్టుకొని పార్టీలకతీతంగా మాదిగల తరలిరావాలని పిలుపునిస్తూ వచ్చిన మాదిగలన అవమానిస్తూ బిజెపి ఏజెంట్గా ఓట్ల బేరానికి దిగడాన్ని ఎప్పటికీ సహించమని విషయాన్ని గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను అమలు చేసే విషయంలో చిత్తశుద్ధితో ఉందనే విషయాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారు. నీ విశ్వాసంతో ఎవరికి పనిలేదు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఈగ వాలిన సహించమని హెచ్చరిస్తున్నాము నిజంగా నీకు బీసీలమైన ప్రేమ ఉన్న వ్యక్తి అయితే బండి సంజయ్ పదవిని అర్ధాంతరంగా ఊడబీకి నీ మిత్రుడు నీ సోదరుడు కిషన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చినప్పుడు నీ సామాజిక న్యాయ సూక్తి ఎక్కడ మర్చిపోయావని ప్రశ్నించారు. దళిత ముఖ్యమంత్రి నినాదాలు చంపేసి బీసీ ముఖ్యమంత్రి నాదం ఎత్తుకున్న నీకు దళితుల పక్షాన మాట్లాడి నైతిక అర్హత ఉందా అని ప్రశ్నిస్తున్నామన్నారు. మతోన్మాద బిజెపి కంటే బీఎస్పీ మాదిగలను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తే నీవు మద్దతు మాదిగల ముఖ్యమంత్రి అభ్యర్థికి కి ఎందుకు తెలపలేదని మాదిగల పక్షపాతిగా మాట్లాడే మీకు ఈ సూక్తి ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ఎందుకంటే బిఎస్పి ఏ బి సి డి వర్గీకరణ గురించి మాట్లాడలేదని చెప్తావేమో అదే బిజెపి వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని 10 సంవత్సరాలు మోసం చేసిన బీజేపీని మాత్రం ప్రశ్నించడానికి గుర్తుకు రాదేమో దయచేసి నీ బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు మాదిగల ముందు ప్లే చేయడానికి ప్రయత్నం చేయకు మాదిగ జాతిని ప్రశాంతంగా తమ జాతికి ప్రభుత్వాలు కల్పించే ప్రయోజనాలను అవకాశాలను అందుకొని మా భవిష్యత్తు బిడ్డలను ఉన్నత చదువుల వైపు పోయే విధంగా బ్రతకనివ్వండి నీ మాయమాటలతో మాదిగ బిడ్డల భవిష్యత్తుని నీ బ్లాక్ మెయిల్ ఉద్యమాలతో నాశనం చేయొద్దని హెచ్చరించారు.ఇంకా లోతుగా చర్చిద్దాం అని నువ్వు అనుకుంటే బహిరంగంగా మాదిగలకు నువ్వు చేసిన మేలు గురించి కీడు గురించి వివరించడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షుడిగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన వ్యక్తిగా మాదిగ జాతికి మీరు చేసినటువంటి ద్రోహం గురించి వివరించడానికి నేను కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పై మీరు మాట్లాడాలని ప్రయత్నిస్తే సహించబోమని హెచ్చరిస్తున్నా మన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడానికి ఈ రాష్ట్రంలో ఉన్న దళితుల శ్రమతో పాటు మాదిగల శ్రమ కూడా ఉందనే విషయాన్ని మందకృష్ణ మాదిగ మర్చిపోవద్దన్నారు.

# సై అంటే సై

**- తొలి ప్రసంగంతోనే సిక్సర్**

**- జగన్ సర్కార్ లక్ష్యంగా విమర్శనాస్త్రాలు**

**- సరికొత్త రాజకీయం మొదలుపెట్టిన వైఎస్ షర్మిల**

**- వైసీపీ శిబిరంలో మొదలైన టెన్షన్**

**గుంటూరు** మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూతురు, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సోదరి వైఎస్ షర్మిల రాజకీయ పోకడ తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో పరిచయమే. ముక్కుసూటిగా, కుండబద్ధలు కొట్టినట్టుగా అభిప్రాయాన్ని వెలిబుచ్చడంలో ఆమెకు ఆమే సాటి. పార్టీ సిద్ధాంతాన్ని, వైఖరిని ధైర్యంగా జనాల్లోకి తీసుకెళ్లడంలో ఆమె స్టైలే ప్రత్యేకం. తెలంగాణలో కేసీఆర్ వంటి రాజకీయ దిగ్గజాన్ని ఆమె సవాలు చేశారు. ముక్కుసూటిగా, కుండబద్ధలు కొట్టినట్టుగా అభిప్రాయాన్ని వెలిబుచ్చడంలో ఆమెకు ఆమే సాటి. పార్టీ సిద్ధాంతాన్ని, వైఖరిని ధైర్యంగా జనాల్లోకి తీసుకెళ్లడంలో ఆమె స్టైలే ప్రత్యేకం. తెలంగాణలో కేసీఆర్ వంటి రాజకీయ దిగ్గజాన్ని ఆమె సవాలు చేశారు. సై అంటే సై అంటూ సవాళ్లు విసిరారు. ఇక అన్న జగన్ అవినీతి కేసులో జైల్లో ఉన్నప్పుడు పార్టీని ఆమె ఏవిధంగా బతికించారో కూడా అందరికీ తెలుసు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ గూటికి చేరాక కూడా ఆమె రాజకీయ శైలిలో ఎలాంటి అదురుబెదురు కనిపించడం లేదు. సుస్పష్టమైన రాజకీయ వైఖరిని ఆమె కనబర్చుతున్నారు. సీఎం సీటులో సొంత అన్న కూర్చున్నప్పటికీ ఆమె కచ్చితమైన రాజకీయ వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఏపీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సొంత అన్న సారథ్యంలోని వైసీపీ సర్కారుకు షర్మిల బాణం ఎక్కుపెట్టారు. తన ప్రసంగాలతో ముచ్చెమటలు పట్టిస్తున్నారు.

వైసీపీ మైనస్ పాయింట్లపై గురి చూసి కొడుతున్నారు. మాటలతో బలంగా దాడి చేస్తున్నారు. కాంగ్రెస్ బలోపేతం లక్ష్యంగా జిల్లాల పర్యటన ఆరంభించిన షర్మిల తొలిరోజే జగన్ సర్కారుపై విరుచుకుపడ్డారు. తన మార్క్ స్టైల్‌లో ఆర్టీసీ బస్సులో ఇచ్ఛాపురం చేరుకున్నారు. పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు బస్సులోనే ప్రయాణించి సామాన్య ప్రయాణికులతో మాట్లాడి సాధకబాధకాలు తెలుసుకున్నారు. ఇచ్ఛాపురంలో మాట్లాడుతూ వైసీపీ సర్కారు నోర మెదపలేని స్థాయిలో విమర్శలు గుప్పించారు. వైసీపీ గెలిచినా బీజేపీ రాజ్యమేలుతోందని విమర్శల బాణాన్ని ఎక్కుపెట్టారు. రాష్ట్రంలో కనీసం ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా గెలవలేకపోయిన బీజేపీతో వైసీపీ ప్రభుత్వం అంటకాగుతోందని మండిపడ్డారు. ఒక్క విషయంలోనూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడంలేదని నిలదీశారు. ప్రత్యేక హోదా విషయాన్ని కూడా ఎందుకు అడగడంలేదని ప్రశ్నించారు.

# స్కూల్లో ఆసరా కార్యక్రమం

**- ఇబ్బందులు పడ్డ విద్యార్థులు**

**నెల్లూరు** నెల్లూరు జిల్లా జలదంకి మండల కేంద్రం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో వైసిపి నాయకుల అత్యుత్సాహం విద్యార్థులకు తిప్పలు తెచ్చిపెట్టింది.ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు పూర్తిగా అసౌకర్యాల్ని కలిగించింది. తరగతులు జరుగుతుండగా పెద్ద ఎత్తున మైక్ సౌండ్లు మేళ తాళాలు డప్పుల మోతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాటలు నేతల ప్రసంగాలతో పాఠశాల ప్రాంగణం దద్దరిల్లింది. నిర్వాహకులు చాలీచాలని విధంగా భోజనలు ఏర్పాటు చేయడంతో మహిళల మధ్య తోపులాట జరిగింది. సభకు విచ్చేసిన వారికి భోజనాలు కూడా సరిగ్గా అందకపోవడంతో మహిళలు అసహనానికి గురయ్యారు. రాజకీయ సమావేశాలు ప్రభుత్వ కార్యక్రమాలతో కూడుకున్న రాజకీయ సమావేశాలు పాఠశాలలో ఏర్పాటు చేయడం సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. జలదంకి వైసిపి నాయకుల తీరు ఇలా ఉంటే కావలి ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో మెప్మా సిబ్బంది అచ్యుత్సాహనికి అధికారులు నిచ్చేస్టులయ్యారు. ఆసరా కార్యక్రమంలో మెప్మా సిబ్బంది సినిమా పాటలకు డ్యాన్సులు వేయడంతో ఆశ్చర్య పోవడం అధికారుల వంతయింది.

# నకిలీ నోట్ల గుట్టు రట్టు

**హైదరాబాద్** నకిలీ నోట్లు తయారు చేస్తున్న ముఠా సభ్యులలో ఇద్దరినీ మల్కాజ్గిరి ఎస్ఓటి,మల్కాజ్గిరి పోలీసులు అరెస్టు చేశారు.నిందితుల వద్ద నుండి సుమారు 25 లక్షల బ్లాక్ కరెన్సీ,దానికి వినియోగించే కెమికల్స్ మొబైల్ ఫోన్స్ పాస్పోర్ట్ లు స్వాధీనం చేసుకున్నారు.పరారీలో మరో ముగ్గురు నిందితులు ఉన్నట్లు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు.కొంబి ఫ్రాంక్ సేద్రిక్,గోయిటా సొంగాలో అనే ఇద్దరు విదేశీయులను అరెస్ట్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో కెమిరోన్ దేశం అలాగే మాలి దేశానికి సంబంధించిన ఇద్దరు కలిసి ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేశారు.వెరిఫైడ్ లోన్ క్రెడిట్ కార్డ్ పేరుతో గ్రూప్ క్రియేట్ చేసి వాట్సాప్ లో నోటిఫికేషన్ పంపిస్తారని,నోటిఫికేషన్ ఆధారంగా ఈ గ్రూపులో యాడ్ కావాలసి ఉంటుందన్నారు.ఈ గ్రూప్ కు డేవిడ్ అనే వ్యక్తి అడ్మిన్ గా ఉండి గ్రూప్ చాటింగ్ లో నా దగ్గర కోట్ల రూపాయల బ్లాక్ మనీ ఉందని చెప్తాడు. కెమికల్ ను వాడితే ఒరిజినల్ కరెన్సీగా మారుతుందని గ్రూప్ సభ్యులకు చెప్పి లక్షకి ఐదు లక్షల రూపాయల చొప్పున ఇస్తామని సభ్యులను నమ్మించారు.బోడుప్పల్ కి చెందిన బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని సీపీ తెలిపారు.ఈ కేసులో కమిరోన్ దేశానికి చెందిన కోంబిఫ్రాంక్, మాలి దేశానికి చెందిన గోయిట సోన్గాలో లను అరెస్టు చేశాము.ఇంకా ముగ్గురు విదేశీయులు అందుబాటులో లేరన్నారు.కోంబి ఫ్రాంక్ అక్రమంగా ఇండియాలో ఉంటున్నాడని సీపీ తెలిపారు. బ్లాక్ పేపర్ తో ఫేక్ కరెన్సీని తయారు చేస్తున్న వీడియోస్ ను మీడియాకు చూపించారు.



# రష్మి జై శ్రీరామ్ పోస్ట్‌కు నెటిజన్ల విపరీత వ్యాఖ్యలు

## ఘాటుగా రిప్లై ఇచ్చిన అమ్మడు

టాలీవుడ్ నటి రష్మి గౌతమ్ గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. జబర్దస్త్ షో ద్వారా యాంకర్‌గా బుల్లితెరకు పరిచయమై ప్రేక్షకుల్లో భారీ క్రేజ్ సంపాదించుకుంది. అంతకుముందు సినిమాల్లో నటించినా ఈ భామకు పెద్దగా గుర్తింపురాలేదు.

ఈ షో ద్వారా వచ్చిన క్రేజ్‌తో బిగ్ స్క్రీన్‌పై అప్పుడప్పుడు మెరుస్తోంది. మరోవైపు సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటో షూట్స్‌తో అభిమానులను అలరిస్తూ ఉంటుంది. ఇదిలావుంటే రష్మి తాజాగా ఓ నెటిజన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవంపై ఆనందం వ్యక్తం చేస్తూ రష్మి ఇటీవల ఒక పోస్ట్ చేసింది. అయితే ఈ పోస్ట్‌పై నెటిజన్ రిప్లయ్ ఇస్తూ.. కాషాయపు రంగు చీర కట్టి.. అన్నీ చెడ్డ పనులు చేస్తున్నావు.

అంటూ కాస్త అసభ్య పదజాలం వాడాడు. దీంతో రష్మికి మండిపోయినట్టుంది. ఆ ట్వీట్‌కు రిప్లై ఇస్తూ గట్టిగా కౌంటర్లు వేసింది. నేనేమైనా బిల్లులు కట్టకుండా డబ్బులు ఎగ్గొట్టానా? లేదా నా తల్లిదండ్రుల్ని రోడ్డున వదిలేశానా? నా కుటుంబ బాధ్యతలు తీసుకోలేదా?.. ట్యాక్సులు కట్టలేదా?.. నేనేమైనా అసాంఘిక కార్యకలాపాలు, అకృత్యాలు చేశానా? ఎవరి దగ్గరైనా డబ్బులు లాగేసుకున్నానా? మీ దృష్టిలో అసభ్యకరమైన పనులంటే ఏమిటి? ఈ మధ్య కాలంలో ఇలాంటి మాటలు ఎక్కువగా వింటున్నా. పదే పదే ఈ పదంతో నన్ను టార్గెట్ చేస్తున్నారు.. నా వరకు దేవుడి అందరి వాడు. సనాతన ధర్మంలోని మంచి విషయం అదే అంటూ రష్మి గౌతమ్ గట్టి కౌంటర్ ఇచ్చింది.

# డిఫరెంట్‌గా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్




చిన్న చిన్న పాత్రలతో కమెడియన్ గా మొదలెట్టి ఇప్పుడు కథానాయకుడిగా కూడా సినిమాలు చేస్తున్న సుహాస్ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' అనే నూతన చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. దీనికి నూతన దర్శకుడు దుష్యంత్ కటికనేని దర్శకుడు. తాజాగా ఈ చిత్రం ట్రైలర్ విడుదలైంది, ఇందులో కామెడీ, చిన్న క్రైమ్, వూర్లో వుండే చిన్న చిన్న గొడవలు కలగలిపి ఒక కథగా మలిచినట్టుగా తెలుస్తోంది. సెలూన్ షాపు నడిపే సుహాస్ ఆ వూర్లో ఏమి జరిగినా అన్నిటిని తనమీదే వేసుకొని ఎలా చిక్కుల్లో పడ్డాడు, వాటినుంచి ఎలా బయటపడ్డాడు అనే ఇతివృత్తంగా ఈ ట్రైలర్ చూస్తుంటే కనపడుతోంది. ఇంతకు ముందు సుహాస్ 'కలర్ ఫోటో' అనే చిత్రంలో కథానాయకుడిగా నటించి మంచి పేరు తెచ్చుకున్నాడు, జాతీయ అవార్డు కూడా వచ్చింది ఆ సినిమాకి. ఆ తరువాత 'రైటర్ పద్మభూషణ్', 'మను చరిత్ర' అనే రెండు సినిమాలో నటించాడు. ఇప్పుడు ఈ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' తో ఫిబ్రవరి 2న వస్తున్నాడు. బన్నీవాస్, వెంకటేష్ మహా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు, నిర్మాత ధీరజ్ మొగిలినేని. సుహాస్ సరసన శివాని నగరం అనే అమ్మాయి కథానాయికగా చేస్తుండగా, గోపరాజు రమణ ఇంకో ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. కొత్త నటులకి ఈ సినిమా ద్వారా అవకాశం కలిపించినట్టుగా కనపడుతోంది.



# జైహనుమాన్ ఆంజనేయుడుగా రానా ?

టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'హనుమాన్' భారీ విజయంతో సీక్వెల్‌గా జై హనుమాన్ ప్రకటించారు. తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టిస్తుంది. ఇప్పటివరకు ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా రూ.200 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఇదిలావుంటే ఈ సినిమా ముగింపులో సీక్వెల్ ఉంటుందని ప్రశాంత్ వర్మ ప్రకటించిన విషయం తెలిసిందే. 'హనుమాన్'కు సీక్వెల్‌గా రానున్న 'జై హనుమాన్ కు సంబంధించి ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్ధమయిపోయిందని ప్రశాంత్ వర్మ వెల్లడించాడు. దీంతో ప్రేక్షకులంతా సెకండ్ పార్ట్ 'జై హనుమాన్' కోసం ఎంతో క్యూరియాసిటీతో ఎదురు చూస్తున్నారు. కాగా ఈ సినిమాలో హనుమంతుడిగా ఎవరు కనిపించబోతున్నారనేది అందరిలో ఆసక్తి నెలకొంది. అయితే ఈ సినిమాలో హనుమంతుడిగా కనిపించబోయేది ఇతడే అంటూ టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి గురించి సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. రానా కూడా హనుమంతుడి రోల్‌లో బాగా సెట్ అవుతాడని సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక దీనిపై అధికారిక ప్రకటన రాకపోగా.. దర్శకుడు ప్రశాంత్ వర్మ క్లారిటీ ఇవ్వవలసి ఉంది. ఇక ఈ సినిమా 2025లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# స్నేహితుల మధ్య నమ్రత పుట్టినోజు వేడుకలు



సూపర్ స్టార్ మహేష్ బాబు భార్య నమ్రత శిరోద్కర్ తన పుట్టినరోజుని హైదరాబాదులో ఎంతో సంబరంగా జరుపుకున్నారు. మహేష్ బాబు జర్మనీలో ప్రత్యేక శిక్షణ కోసం వెళ్లారు, బహుశా నమ్రత పుట్టినరోజుని మహేష్ ఇలా మిస్ అవటం ఇదే మొదటి సారి ఏమో. అయితే నమ్రత తన స్నేహితులు చాలామందిని పిలిచారు, అందరూ హాజరయ్యారు. అలాగే తన



కుటుంబ సభ్యులు కూడా చాలామంది హాజరయ్యారు. ఈసారి పుట్టినరోజు ఎంతో సంబరంగా, ఒక మంచి జ్ఞాపకంగా చేసుకున్నారు నమ్రత. మహేష్ బాబు సోదరీమణులు మంజుల, ప్రియదర్శిని, పద్మావతి తో పాటు రమేష్ బాబు భార్య కూడా నమ్రత పుట్టినరోజు సంబరాలకు హాజరైన వారిలో వున్నారు. ఇక తన పిల్లలు సితార, గౌతమ్ కూడా నమ్రత దగ్గరే వున్నారు. చాలామంది సెలెబ్రిటీలు హాజరయ్యారు. నారా లోకేష్ భార్య నారా బ్రాహ్మణి వచ్చినవారిలో వున్నారు. అలాగే అల్లు అర్జున్ భార్య అల్లు స్నేహ రెడ్డి కూడా ఈ పుట్టినరోజుకి హాజరయ్యారు. ఇక పింకీ రెడ్డి, దీప్తి రెడ్డి, మంజుల రెడ్డి ఇలా చాలామంది నమ్రత పుట్టినరోజుకి హాజరైన వారిలో వున్నారు. సినీ నటి కీర్తి సురేష్ కూడా హాజరైనట్టుగా తెలుస్తోంది. అలాగే నమ్రత స్నేహితులు చాలామంది వచ్చి ఈ వేడుకని మరింత సంబరంగా ఉండేట్టు చేశారు. ఇప్పుడు ఈ ఫోటోలు సామజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ వున్నాయి.

# సోహెల్..బూట్ కట్ బాలరాజు



బిగ్ బాస్ ఫేమ్ సోహెల్ ఇప్పుడు వరస సినిమాలతో బిజీగా వున్నారు. ఇంతకు ముందు 'మిస్టర్ ప్రగ్నెంట్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సోహెల్, ఆ సినిమాతో తన ప్రతిభని చూపించాడు. అటు క్రిటిక్స్, ఇటు ప్రేక్షకులు ఆ చిత్రాన్ని ఎంతో మెచ్చుకున్నారు. ఇప్పుడు 'బూట్ కట్ బాలరాజు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు సోహెల్. ఈ సినిమా ట్రైలర్ విడుదలైంది. ఈ ట్రైలర్ విడుదల వేడుకలో సోహెల్ బాగా ఎమోషనల్ అయ్యాడు. సినిమాలు, వెబ్ సిరీస్, రియాలిటీ షో, షార్ట్ ఫిలిం ఇలా ఏది చేసినా గుర్తింపు కోసం చేస్తాం, బతకడానికి చేస్తాం. 'నేను పరిశ్రమలో అడుగుపెట్టినప్పుడు ఓ షార్ట్ ఫిలింలో నటించాను. తరువాత 'కొత్త బంగారు లోకం' సినిమాలో చిన్న పాత్ర చేసాను, అలా చేసుకుంటూ ఈరోజు ఈ స్థాయికి వచ్చాను', అని అన్నాడు సోహెల్. ఇలా తన గురించి చెపుతూ సంక్రాంతి పండగ నాడు ఒక హీరో కి ఫోన్ చేస్తే అతను ఫోన్ లిఫ్ట్ చేసాడు, 'నేను సోహెల్' అనగానే ఫోన్ పెట్టేసాడు అని చెప్పి బాధపడ్డాడు సోహెల్. వాళ్లంతా పెద్ద హీరోలు, కానీ వెంకటేష్ గారికి ఒక మెసేజ్ పెడితే వెంటనే నాకు ఆల్ ది బెస్ట్ చెప్తూ సమాధానం ఇచ్చారు, వాయిస్ మెసేజ్ కూడా పెట్టారు. నాకు చాలా ఆనందం వేసింది.

అందరూ ఒకేలా వుండరు అని, ఒకరికొకరు సహాయం చేసుకోవాలని, తనలాంటి వాళ్లు అడిగినప్పుడు ఒక మాట సాయం చేస్తే చాలు అని సోహెల్ బాధపడుతూ చెప్పాడు. ఈ సినిమాలో సోహెల్ పక్కన మేఘలేఖ కథానాయకురాలిగా నటిస్తోంది. ఇంకా ఇందులో ఇంద్రజ, అనన్య నగెళ్ల, సునీల్, ముక్కు అవినాష్, రోహిణి మున్నగువారు వున్నారు. శ్రీ కోనేటి దర్శకుడు ఈ సినిమాకి, కాగా ఈ సినిమాతో సోహెల్ నిర్మాతగా కూడా మారాడు. భీమ్స్ ఈ సినిమాకి సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఫిబ్రవరి 2 న విడుదలవుతోంది.

# తెలంగాణ తహసీల్దార్లు 'కోటీశ్వరులు'

**- ఏసీబీ రంగంలోకి దిగాలంటున్న బాధితులు - లక్షాధికారులుగా నాయబ్ తాహసీల్దార్లు, ఆర్ఐలు**
**- నెలకు లక్షలలో దోచుకుంటున్న రెవెన్యూ యంత్రాంగం - రెవెన్యూ వ్యవస్థపై మండిపడుతున్న ప్రజలు**
**- పాత్రికేయులతో మొరపెట్టుకుంటున్న బాధితులు**

**(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)**




తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థలో అవినీతి భారీగా అలుముకుంది. గత 10 ఏళ్ల పాలనలో ప్రజలను పీక్కుతున్న కొందరు రెవెన్యూ అధికారులు, ఇప్పటికీ లంచం అనే మహమ్మారిపైనే ఆధారపడుతున్నారు. ఓ వైపు లక్షలలో జీతాలు తీసుకుంటూ మరోవైపు లక్షల్లో ముడుపులు దండుకుంటున్నారు. ప్రభుత్వ భూములకే ఎసరు పెట్టి స్వాహా చేస్తున్నారు.

### అడ్డదారుల్లో కోట్లకు కోట్లు దోపిడీ..

అదనంగా భూమికి సంబంధించిన వ్యవహారాల్లో తాహసీల్దార్లు దొరికినంత దోచుకుంటూ అడ్డదారుల్లో కోట్లకు పడగలెత్తి 'కోటీశ్వరులవుతున్నారు'. ఫలితంగా తరాలుగా తిన్నా తరగని ఆస్తులను పోగేసుకుంటున్నారు. ఇంట్లో ఒకటికి మూడు కార్లు, రెండు టూ వీలర్లు, కిలోలలో బంగారం, కొనగలుగుతున్నారని ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు.

### 612 మంది తాహసీల్దార్లు..

ప్రజల సొమ్ముతో కొందరు రెవెన్యూ సిబ్బంది చేస్తున్న ఆగడాల వల్ల మొత్తం శాఖకే మచ్చపడిపోయింది. ప్రస్తుతం రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని 612 మండలాల్లో తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ సహా ఇతర రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

### మీ సేవా పనుల్లోనూ లంచాలేనట..

మీ సేవా ద్వారా భూ పట్టాలు, ల్యాండ్ సర్వీసెస్ సహా రేషన్ కార్డు, కుల, ఆదాయం లాంటి ధృవీకరణ పత్రాలను సైతం మండల రెవెన్యూ కార్యాలయాల్లోనే అందిస్తుంటారు. మరోవైపు మ్యూటేషన్లు, భూ పత్రాల్లో పేర్లు మార్పిడి, ధరణి, రైతు బంధు తదితర వాటికి మండల రెవెన్యూ కార్యాలయమే కీలకంగా వ్యవహరిస్తోంది.

### ప్రభుత్వ ఖజానా ఖాళీ ..

వీటినే ఆసరగా చేసుకుని రెవెన్యూ యంత్రాంగం తమ విధులు మరిచి ప్రజల సొమ్మును, భూ కబ్జాలను రెగ్యూలరైజ్ చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారు. దీంతో ప్రభుత్వానికి, ప్రజలకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతోంది. గత 10 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూములు చాలావరకు కబ్జాకు గురైనాయి. ఎమ్మార్వోల సహకారంతో ప్రభుత్వ భూముల్లోనే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు అక్రమార్కులు వీటికి అంతా ఎమ్మార్వో లే కారణమన్న ఆరోపణలు ఉన్నాయి.

### తెలంగాణ రాష్ట్రంలో మండలాలు..

| | |
|---|---|
| జిల్లాలు | 33 |
| రెవెన్యూ డివిజన్లు | 74 |
| పట్టణాలు (2011 జనాభా లెక్కల ప్రకారం) | 141 |
| మున్సిపల్ కార్పొరేషన్లు | 13 |
| మున్సిపాలిటీలు | 129 |
| జిల్లా ప్రజా పరిషత్‌లు | 32 |
| మండల ప్రజా పరిషత్‌లు | 540 |
| గ్రామ పంచాయితీలు | 12,769 |
| రెవెన్యూ మండలాలు | 612 |
| రెవెన్యూ గ్రామాలు (2011 జనాభా లెక్కల ప్రకారం) | 10,434 |
| జనావాసాలున్న గ్రామాలు (2011 జనాభా లెక్కల ప్రకారం) | 9,834 |
| జనావాసాలు లేని గ్రామాలు (2011 జనాభా లెక్కల ప్రకారం) | 600 |
| జనాభా | 4 కోట్లు |
| కుటుంబం పరిమాణం | 4 |
| కుటుంబాలు | 83,04 లక్షలు |

### రంగంలోకి ఏసీబీ దిగాల్సిందే..

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల్లోని రెవెన్యూ ఉద్యోగలు లంచాలతో నెట్టుకొస్తున్నారని, ఏ పని కావాలన్నా ఆయా పనులకు తగిన లంచాలను డిమాండ్ చేస్తున్నారని, లంచాలు ఇచ్చుకోలేకపోతే తమ ఫైళ్లను పక్కనపెట్టి మానసికంగా వేధిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారికి ఎమ్మార్వోలు, ఆర్ఐ లు పూర్తిగా సహకరించి లక్షలలో లంచాలు తీసుకుంటున్నారన్న అభియోగాలు ఉన్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చినా పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలు మారట్లేదని ఆవేదన చెందుతున్నారు. దీనికి ప్రభుత్వ అధికారుల అవినీతి అలవాట్లే కారణమని స్పష్టం చేస్తున్నారు. మండల కార్యాలయాలకు తిరిగి తిరిగి అలసిపోయి ఇక చేసేదేం లేక లంచాలతో తమ పని కానిచ్చేస్తున్నామని బాధితులు అంటున్నారు.

### రెవెన్యూ అధికారులపై రైడ్స్ చేస్తున్నారు..

అయితే ఇటీవలే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరుణంలో కొత్త సర్కారుకు మంచి పేరు తెచ్చేందుకు కొందరు సీనియర్ ఉన్నతాధికారులు కృషి చేస్తున్నారు. అవినీతి మరకలు అంటుకుంటున్న ఏ ప్రభుత్వ సిబ్బందిని, అధికారిని వదలకుండా రైడ్స్ చేస్తున్నారు. అనంతరం ఛార్జ్ షీట్ ఫైల్ చేసి కోర్టుల్లో ప్రవేశపెడుతున్నారు.

### తహసీల్దార్లు, ఆర్ఐలు..

అయిన కొందరు రెవెన్యూ అధికారులు, ముఖ్యంగా తాహసీల్దార్లు, ఆర్ఐలు మాత్రం యథేచ్చగా ప్రజలను దోపిడీలకు గురిచేస్తుండటం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అవినీతి అధికారులను సర్వీస్ రికార్డు నుంచి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో లంచగొండి రెవెన్యూ అధికారులను చుట్టుముడతామని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని స్థాయిల్లో ఉన్న రెవెన్యూ కార్యాలయాల్లో ఏసీబీ, విజిలెన్స్ తనిఖీలు ముమ్మురం చేయాలని కోరుతున్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి: సిపిఐ నాయకులు



**తార్నాక (ప్రశ్న న్యూస్)** సిపిఐ ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 74/10 లో ప్రభుత్వ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మారేడుపల్లి ఎమ్మార్వో కి సిపిఐ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ వినతి పత్రం ఇచ్చారు.అనంతరం సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వ అండదండలతో యదేచ్చగా భూకబ్జాదారులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి కోర్టు కేసు పేరుతో అక్రమ నిర్మాణాలు చేపట్టారని 74/10 సర్వేనెంబర్ లో గల భూమిని ఆసుపత్రి కేటాయించినప్పటికీ కోర్టు కేసు పేరుతో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. కావున ఆ ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని కోరారు.ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి అక్రమ కట్టడాలపై సహించేది లేదని కచ్చితంగా అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ విషయాన్ని సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోసిపిఐ అడ్డగుట్ట కార్యదర్శి పాకాల యాదగిరి, గౌరీ నాగరాజు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో ఆధిపత్య పోరు

**- మెదక్ సీటు కోసం కవిత పట్టు**
**- అంతర్గత కుమ్ములాటల్లో కెసిఆర్ కుటుంబం**
**- హరీష్ ప్రోద్బలంతోనే సిఎంతో ఎమ్మెల్యేల భేటీ**
**- బిజెపి నేత రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు**

**సిద్దిపేట(ప్రశ్న న్యూస్) :** మెదక్ ఎంపీ సీటుకోసం కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నా యని బీజేపీ నేత, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మెదక్ నుంచి పోటీకి ఎమ్మెల్సీ కవిత పట్టుబడుతోందని అందుకే హరీష్ రావు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని చెప్పారు. మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ రెడ్డి వద్దకు పంపించింది కూడా హరీష్ రావేనని అన్నారు. మెదక్ జిల్లాలో గెలుస్తామన్న భరోసాతోనే కవిత పట్టుదలతో ఉందని, దీనిని హరీష్ రావు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు హరీష్ రావుకు తెలియకుండానే సీఎంను కలిశారా అని రఘునందన్ ప్రశ్నించారు. వాళ్ళతో బలవంతంగా ప్రెస్ మీట్ పెట్టించారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు త్వరలో మొత్తం కాంగ్రెస్ లో చేరుతారని.. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ జీరో అవుతుందని జోస్యం చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత కూడా బీఆర్ఎస్ పార్టీ నేతలకు జ్ఞానం రాలేదన్నారు. పార్టీ మీద పెత్తనం కోసం ఒకరిపై ఒకరు ఆధిపత్య పోరు జరుపుతున్నారని విమర్శించారు.

అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డిని కలవడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాము పార్టీ మారడం లేదని స్పష్టం చేశారు. నియోజక అభివృద్ధి కోసం సీఎంను, మంత్రులను కలవటం తమ బాధ్యతని తెలిపారు. తాము పార్టీ మారుతున్నట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని అందుకే వివరణ ఇస్తున్నామని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంపై తమకు పూర్తి నమ్మకం ఉందని.. లోక్ సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో మెదక్ ఎంపీ సీటు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలవడం ఇప్పుడు రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది. ఆ నలుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్న వార్త సంచలనాన్ని రేపుతోంది.

# ఫుట్ పాత్ కబ్జాల తొలగింపు

**- సికింద్రాబాద్ సర్కిల్లో అక్రమ షెడ్ల కూల్చివేత - అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు**
**- రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ నిర్మాణాలు, ఫుట్ పాత్ కబ్జాలు**
**- ఫుట్ పాత్ కబ్జాలు చేస్తే వెంటనే తొలగిస్తాం: ఏసీపీ రజిత**





**తార్నాక (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఫుట్ పాత్ ఆక్రమణలపై అక్రమ షెడ్లపై అక్రమ నిర్మాణాలపై సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఉక్కు పాదం మోపారు. బుధవారం చిలకలగూడ నుండి లాలాపేట వరకు ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించారు. ఏసీపీ రజిత ఆధ్వర్యంలో సెక్షన్ ఆఫీసర్ సరిత చైన్ మెన్ లు అక్రమ నిర్మాణాలను తొలగించారు. తార్నాకలోని తాజా కిచెన్ నిర్వాహకుడు జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ ను పూర్తిగా తొలగించి రాజకీయ నాయకుల అండదండతో పార్కింగ్ స్థలముగా మలుచుకోవడంతో గత కొంతకాలంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతోపాటు పాదాచారులు రోడ్డుపై నడుస్తూ పలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల ఓ మహిళా కూడా బస్సు ప్రదమాదంలో తాజా కిచెన్



ముందు మృతి చెందింది. ఇలాంటి అనేక సంఘటనలు జరిగిన నేపథ్యంలో స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు దీనిపై స్పందించిన సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఫుట్ పాత్ లపై అక్రమాలను తొలగించారు. ఈ సందర్భంగా ఏసీపీ రజిత మాట్లాడుతూ ఎవరైనా ఫుట్ పాత్ కబ్జా చేసిన, అక్రమ షెడ్లు నిర్మించిన, అక్రమ అంతస్తులు నిర్మించిన కూల్చివేస్తామని జిహెచ్ఎంసి నియమ నిబంధనలు పాటించి అనుమతులు తీసుకొని నిర్మించుకోవాలని సూచించారు. రాజకీయ నాయకుల ప్రజాప్రతినిధుల పేరుతో చాలామంది అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని చివరికి ఫుట్ పాత్ కబ్జాలు కూడా జరుగుతున్నాయని వాటిని సహించే ప్రసక్తి లేదని తెలిపారు.



### ఫుట్ పాత్ ల ఆక్రమణ తొలగింపు పై పాదాచారుల సంతోషం..



సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అసలే రోడ్లు చిన్నవి ఇప్పటివరకు రోడ్డు విస్తరణకు నోచుకోలేక సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి అంటేనే తెలియకుండా పోయింది. రోడ్ల పక్కన ఫుట్ పాత్ లను సైతం ప్రజలు నడవకుండా కబ్జాలు చేసి ఇస్తా రాజ్యాంగ వ్యాపారులు చేసుకుంటూ ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారు అక్రమ వ్యాపారులు. బుధవారం రోజు ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగింపు పై ప్రజలు జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ప్రతి నెల లో ఒకసారి ఫుట్ పాత్ ల ఆక్రమణలు తొలగించే విధంగా చూడాలని దానితో కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన ఫుట్ పాత్ లపై ప్రజలు నడిచే విధంగా వీలు కల్పించాలని ఫుట్ పాత్ కబ్జాలు జరిగితే పాదాచాలు రోడ్లపై నడిచి ప్రమాదాలన బారిన పడి మరణిస్తున్నారని తెలిపారు.



## త్వరగా రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ చేపట్టాలంటూ సిఎంకు కిషన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** భారత్ మాల, రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ పక్రియ చేపట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కోరారు. ఈ మేరకు సిఎంకు లేఖ రాశారు. భారత్ మాల, రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ పక్రియ చేపట్టాలని ఆ లేఖలో కోరారు. భారతమాల పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్మించే జాతీయ రహదారులకు భూ సేకరణ చేయాల్సి ఉంది. రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ కోసం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఎన్‌హెచ్ఏఐ)కి 50 శాతం నిధులు జమ చేయాలని కిషన్ రెడ్డి కోరారు. ఇవే అంశాలకు సంబంధించి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేఖ రాశామని వివరించారు. అప్పటి ప్రభుత్వం స్పందించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆ ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల రెండు భాగాలుగా 347.84 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించాల్సి ఉంది. ఫస్ట్ ఫేజ్ కింద 158.64 కిలోమీటర్ల ఉత్తర భాగానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారి హోదా ప్రకటించింది. 70 శాతానికి పైగా భూ సేకరణ వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరించాలని గతంలో ప్రభుత్వాలు ఒప్పందం చేసుకున్నాయి. రహదారి నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. యుటిలిటీస్ కింద రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో అడ్డంగా వచ్చే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు, టెలికం లైన్లను తొలగించడం తరలింపు వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలి. రహదారి నిర్మాణ వ్యయం ఎక్కువగా ఉన్నందున కేంద్ర ప్రభుత్వం వెనకడుగు వేసింది. దీనిపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. యుటిలిటీస్ తరలింపు వ్యయం భరించడం సాధ్యం కాదని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి లేఖ పంపించింది. దీంతో భూ సేకరణ పక్రియ నిలిచిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో భూ సేకరణ అంశంపై కదలిక వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588